
జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :03 సంచిక :240 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 16 మే 2025



## ఉచిత సిలిండర్ల నగదు ముందుగానే
# లబ్ధిదారుల ఖాతాల్లోకి

**పేద కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పథకం అమల్లో కొన్ని మార్పులు చేయాలని తెదేపా పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. ప్రస్తుతం లబ్ధిదారులు పూర్తి సొమ్ము చెల్లించి సిలిండర్ బుక్ చేసుకున్న తర్వాత.. ఆ మొత్తాన్ని రాయితీగా ప్రభుత్వం వారి ఖాతాలో వేస్తోంది.**

అమరావతి:పేద కుటుంబాలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల పథకం అమల్లో కొన్ని మార్పులు చేయాలని తెదేపా పొలిట్‌బ్యూరో నిర్ణయించింది. ప్రస్తుతం లబ్ధిదారులు పూర్తి సొమ్ము చెల్లించి సిలిండర్ బుక్ చేసుకున్న తర్వాత.. ఆ మొత్తాన్ని రాయితీగా ప్రభుత్వం వారి ఖాతాలో వేస్తోంది. ఇకపై సిలిండర్ బుక్ చేసుకున్నారా.. లేదా.. అనేదానితో సంబంధం లేకుండా మూడు సిలిండర్లకు సంబంధించిన నగదును లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం ముందుగానే జమ చేయనుంది. మిత్రపక్షాలైన జనసేన, భాజపాలతో చర్చించాక దీనిని అమల్లోకి తేనున్నారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం తెదేపా కేంద్ర కార్యాలయంలో మూడు గంటలపాటు జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12న వితంతువులు, ఒంటరి మహిళలకు కొత్తగా లక్షకు పైగా పింఛన్లు అందజేయనున్నారు. సూపర్-6, ఎన్నికల హామీల్లో భాగంగా వివిధ సంక్షేమ పథకాల అమలుకు క్యాలెండర్‌ను త్వరలో ప్రకటించాలని నిర్ణయించారు. ప్రతి నెలా ఒక సంక్షేమ పథకం అమలు చేసేలా.. 12 నెలలకు క్యాలెండర్ ప్రకటిస్తారు. జూన్ 12న పాఠశాలలు తెరిచేలోగా 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. పొలిట్‌బ్యూరో సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి అచ్చెన్నాయుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మాజీమంత్రి, శాసనసభలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విలేకరులకు వివరించారు.

మహానాడులోగా పెండింగ్ బిల్లుల చెల్లింపు

2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ, నీరు-చెట్టు కింద పనులు చేసిన కార్యకర్తలకు పెండింగ్ బిల్లుల్ని వెంటనే చెల్లించాలని నిర్ణయించారు. నీరు-చెట్టు కింద రూ.445 కోట్లు, ఉపాధి హామీ కింద రూ.211 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. వాటిలో మెజార్టీ బిల్లుల్ని మహానాడులోగా చెల్లించాలని నిర్ణయించారు.

గత వైకాపా ప్రభుత్వ హయాంలో తెదేపా నాయకులు, కార్యకర్తలపై పెట్టిన 2,887 అక్రమ కేసుల్ని సమీక్షించి, వాటిని తొలగించేందుకు న్యాయపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని, వచ్చే డిసెంబరులోగా తొలగించేలా చూడాలని నిర్ణయించారు.

పీఎం కిసాన్ కింద కేంద్ర ప్రభుత్వం తొలి విడత నిధులు ఎప్పుడు విడుదల చేస్తే, అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు వాటాను జతచేసి అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తుంది.

నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో యానాదులకు ఆధార్, రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తారు. వారిలో చాలామందికి ఆధార్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలు దక్కడం లేదని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పొలిట్‌బ్యూరో దృష్టికి తెచ్చారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని పొలిట్‌బ్యూరో నిర్ణయించింది.

మండల అధ్యక్షులుగా మూడుసార్లే

తెదేపా మండల పార్టీ అధ్యక్షులుగా మూడు దఫాలుగా ఆరు సంవత్సరాలపాటు పనిచేసినవారిని మార్చాలని నిర్ణయించారు. వారిని మరో పెద్ద పోస్టులోకిగానీ, వేరే కమిటీలోకిగానీ పంపిస్తారు.

**జూన్ 12న లక్షమందికి పైగా వితంతు, ఒంటరి మహిళలకు కొత్తగా పింఛన్లు**

**మహానాడులోగా ఉపాధి,నీరు-చెట్టు పెండింగ్ బిల్లుల చెల్లింపు**

**సంక్షేమ పథకాల అమలు తేదీలతో త్వరలో క్యాలెండర్ విడుదల**

**తెదేపా పొలిట్‌బ్యూరో సమావేశంలో నిర్ణయాలు**

**రెండు నెలల్లో మహిళలకు ఉచిత బస్సు పథకం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

## ఐరన్‌డోమ్ లాంటి 'ఆకాశ్'.. పాకిస్థాన్‌కు చుక్కలు చూపించింది!




ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్ మాదిరిగా పనిచేసే ఆకాశ క్షిపణి వ్యవస్థ పరిధి 30 కిలో మీలోమీటర్లు. శత్రు క్షిపణులను, డ్రోన్లను అడ్డుకునే సత్తా వీటి సొంతం.

పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ క్షిపణులు, డ్రోన్లతో కచ్చితత్వంతో కూడిన దాడులను నిర్వహించింది. దీంతో అవమానభారంతో కుమిలిపోయిన పాక్ తిరిగి కశ్మీర్, పంజాబ్, గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని సరిహద్దు పట్టణ ప్రాంతాలపై దాడులు చేపట్టింది. ఈ దాడులకు తుర్కియే నుంచి దిగుమతి చేసుకున్న డ్రోన్లతో పాటు చైనా అందించిన క్షిపణులను ప్రయోగించింది. అయితే వీటిని మార్గమధ్యలోనే మన ఆకాశ్ క్షిపణులు అడ్డుకున్నాయి.ఆకాశ్ అంటే..ఇది భూతలం నుంచి గగనంలోకి ప్రయోగించే క్షిపణి. పరిధి 30 కిలోమీటర్లు. శత్రు క్షిపణులను, డ్రోన్లను అడ్డుకునే సత్తా వీటి సొంతం. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్‌తో దీన్ని పోల్చవచ్చు.ఎలా పనిచేస్తుంది..రాడార్లు గగనతలంపై నిఘా ఉంచుతాయి. ఇతర డ్రోన్లు, రాకెట్లు, క్షిపణులు వచ్చే దిశ, ఎత్తు.. తదితర అంశాలను గమనిస్తాయి. దాదాపు 120 కి.మీ.పరిధిలో

ఈ రాడార్లు కన్నేసి ఉంచుతాయి. ఆకాశ్‌ను రాజేంద్ర అనే రాడార్లు మార్గదర్శకం చేస్తాయి. ఏదైనా అనుమానిత వస్తువు మన గగనతలంలోకి వస్తే వెంటనే ఆకాశ్ ఉన్న మొబైల్ లాంచర్‌కు సమాచారమిస్తాయి. అనంతరం ఆకాశ్ క్షిపణి వెళ్లి ఆ వస్తువును కూల్చివేస్తుంది. మార్గమధ్యంలో తన దిశను మార్చుకునే సౌలభ్యం కూడా ఆకాశ్‌కు ఉంది.



# ఆపరేషన్ సిందూర్ విజయం

**5వేల మందితో నేడు తిరంగా ర్యాలీ**

**ర్యాలీలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు**

**ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్**

**ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగ ర్యాలీ బయలు దేరి బెంజ్‌సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు.**

విజయవాడ :పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల దాడికి ప్రతికారంగా భారత సైన్యం పాకిస్థాన్‌పై చేసిన ఆపరేషన్ సిందూర్ విజయం కావాడాన్ని కీర్తిస్తూ విజయవాడ నగరంలో ఐదు వేల మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కీర్తిస్తూ 16వ తేదీ శుక్రవారం విజయవాడలో నిర్వహించనున్న తిరంగా ర్యాలీ నిర్వహణపై గురువారం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పహల్గామ్‌లో భారతీయులపై పాకిస్థాన్ ఉగ్రవాదుల

మిగతా 2లో



## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

**చట్టాన్ని అతిక్రమించే పోలీసులపై చర్యలు తప్పవు**

**మాజీమంత్రి అంబటి రాంబాబు హెచ్చరిక**

2లో

## రెడ్ బుక్‌ను వదిలేది లేదు

**వైసిపి చేయని అనేక పనులు చేస్తున్నాం**

**జగన్ నిర్వాకం వల్లనే ట్రూ అప్ ఛార్జీల వసూలు**

**చంద్రబాబు చొరవతో పెద్ద కంపెనీల రాక**

**నిరుద్యోగులకు పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు**

**ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**కార్యకర్తలకు నారా లోకేశ్ పిలుపు**



2లో

ఉదయం న్యూస్

# ఆపరేషన్ సిందూర్ విజయం



దాడికి ప్రతికారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా 16వ తేదీ సాయంత్రం ఐదు వేల మందితో భారత్ మాతాకు జై అంటూ నగరం మారుమ్రోగేలా తిరంగా ర్యాలీని నిర్వహించడం జరుగుతుందన్నారు. ర్యాలీకి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ఉన్నతాధికారులు హాజరవుతారన్నారు. 16వ తేదీ సాయంత్రం 5 గంటలకు స్థానిక ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి తిరంగ ర్యాలీ బయలు దేరి బెంజ్‌సర్కిల్‌కు చేరుకుంటుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు 500 మీటర్ల జాతీయ పతాకాన్ని చేతబూని ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలన్నారు. డిజె సౌండ్ సిస్టమ్ ద్వారా జాతీయ సమైఖ్యత సమగ్రతను చాటే విధంగా జాతీయ గీతాలను వినిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీతో పాటు ముఖ్య కూడలి లో తప్పెటగుళ్ళు, గరగర నృత్యాలు, డప్పు వాయిద్యాలు, నృత్య ప్రదర్శనలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాలీలో పాల్గొనే ప్రతి ఒక్కరికి జాతీయ జెండాను అందజేసేలా చూడాలన్నారు. ర్యాలీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చల్లని త్రాగునీటి సౌకర్యం, తాత్కాలిక మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అద్భుత పోరాట పఠిమ చూపిన భారత త్రివిద దళాల సైన్యాధికారులు, సైనికులను కీర్తిస్తూ నిర్వహించే తిరంగా ర్యాలీ విజయవంతం చేసేందుకు నగర పౌరులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. లక్ష్మీ నరసింహం, ఆర్‌డివో కానూరి చైతన్య, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సరస్వతీ పుష్కరాలు ప్రారంభం



**కాళేశ్వరం:** కాళేశ్వరం వద్ద సరస్వతీ పుష్కరాలు ప్రారంభమయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలోని త్రివేణి సంగమంలో సరస్వతి నది పుష్కరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సరస్వతీ పుష్కరస్నానం ఆచరించారు. గురువారం సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న సిఎం రేవంత్.. సరస్వతీ పుష్కర ఘాట్ ను ప్రారంభించారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి పుష్కరస్నానం ఆచరించారు. ఆ తర్వాత సరస్వతీదేవి విగ్రహాన్ని సిఎం ఆవిష్కరించారు. అనంతరం నదీ మాతకు హారతి ఇచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు- చేసిన 10 అడుగుల సరస్వతిదేవి విగ్రహాన్ని, భక్తుల వసతి కోసం నిర్మించిన 86 గదుల సముదాయాన్ని సీఎం ప్రారంభించారు. గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది కలిసే ఈ త్రివేణి సంగమంలో ఈ నెల 26 వరకు ఈ మహాక్రతువు జరగనుంది. బృహస్పతి (గురువు) మిథున రాశిలోకి ప్రవేశంతో సరస్వతి నదికి పుష్కరాలు మొదల య్యాయి. బుధవారం రాత్రి 10.35 గంటలకే బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించి పుష్కరకాలం ప్రారంభమవుతున్నా.. గురువారం సూర్యోదయం నుంచి పుష్కర స్నానాలు ఆచరించాలని కాళేశ్వరం ఆలయ అర్చకులు వివరించారు. దీంతో గురువారం వేకువజామున 5.44 గంటలకు సరస్వతి ఘాట్ వద్ద శ్రీగురు మదనానంద సరస్వతి పీఠాధిపతి మాధవానంద ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్కరాలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరం వద్ద గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదులు కలిసి త్రివేణి సంగమంగా ప్రవహిస్తోంది. కాళేశ్వర క్షేత్రం వద్ద త్రివేణి సంగమ తీరంలో ఇవాళ్టి నుంచి ఈనెల 26వ తేదీ వరకు సుమారుగా 12 రోజుల పాటు- సరస్వతీ నది పుష్కరాలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాళేశ్వరం యాప్, వెబ్ పోర్టల్‌ను ప్రారంభించి, భక్తులు సాంకేతికంగా పొందే సేవలను సైతం అందులో పొందుపరిచారు. సదరు పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు సుమారు 50 వేలకు పైగా భక్తులు వచ్చి పుష్కర స్నానం చేయడంతో పాటు- పిండప్రదానం, దంపతీ స్నానం, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వార్లను దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు- చేశారు.

## అమెరికాలో ప్రమాదానికి గురైన పర్వతారోహకులు భారతీయ సంతతికి చెందిన వ్యక్తి మృతి

న్యూయార్క్: అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. పర్వతారోణకు వెళ్లిన బృందంలో ముగ్గురు దుర్మరణం చెందారు. అందులో భారతీయ సంతతికి చెందిన ఒకరు ఉన్నట్లు గుర్తించారు. వాషింగ్టన్ రాష్ట్రంలోని నార్త్ క్యాస్కేడ్స్ పర్వతారోహణకు వెళ్లిన ఓ బృందం ప్రమాదానికి గురయ్యింది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సహా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ప్రాణాలతో బయటపడిన మరో యువకుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు- తెలిసింది. సియాటెల్‌లోని ప్రముఖ కంపెనీలో ఇంజినీర్‌గా పనిచేస్తున్న విష్ణు (48).. మరో ముగ్గురు స్నేహితులతో కలిసి పర్వతారోహణ కోసం నార్త్ ఎర్లీ వింటర్స్ స్పియర్స్ ప్రాంతానికి వెళ్లారు. దిగే సమయంలో ప్రతికూల వాతావరణం ఎదురయ్యింది. ఈ క్రమంలో వారి యాంకర్ పాయింట్ అదుపుతప్పి 200 అడుగుల లోతులో పడిపోయారు. అందులో ప్రాణాలతో ఉన్న ఓ యువకుడు మాత్రం 64కి.మీ మేర నడిచి.. ఎట్టకేలకు సురక్షిత ప్రాంతానికి చేరుకొన్నాడు. ప్రమాద విషయాన్ని అధికారులకు వెల్లడించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు.. హెలికాప్టర్ సాయంతో మృతదేహాలను బయటకు తీసుకువచ్చినట్లు- సమాచారం. భారత్‌కు చెందిన విష్ణు ఇరిగిరెడ్డి సియాటెల్‌లో స్థిరపడ్డారు. గ్రేటర్ సియాటెల్‌లో ఉన్న ప్రముఖ ఎలక్ట్రానిక్ సంస్థ ఫ్లూక్ కార్పొరేషన్‌లో ఇంజినీరింగ్ విభాగానికి ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. అక్కడ పేరుగాంచిన నిపుణుల్లో ఒకడిగా గుర్తింపు పొందడంతో పాటు స్థానికంగా నిర్వహించే కార్యక్రమాల్లో క్రియాశీలంగా వ్యవహరించేవారు.

## సౌదీలో తెలంగాణ వాసి అనుమానాస్పద మృతి

సూర్యాపేట: సౌదీ అరేబియాలో కోదాడకు చెందిన వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. షేక్ తాజుద్దీన్ సౌదీలో పదేళ్లుగా కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 8న కాలిన గాయాలతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని సౌదీ పోలీసులు ఆలస్యంగా తాజుద్దీన్ కుటు-ంబసభ్యులకు తెలియజేశారు. సౌదీలో కపిల్ అనే వ్యక్తితో తాజుద్దీన్‌కు కొద్ది రోజులుగా గొడవలున్నాయని, అతడే కాల్చి చంపి ఉంటాడని కుటు-ంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతదేహాన్ని కోదాడకు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం సాయం చేయాలని కోరుతున్నారు.

# 8వేల కోట్ల ఫీజు బకాయిలు

**హైదరాబాద్:** తక్షణమే ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేటు- కళాశాలలు దిక్కుతోచని స్థితిలో ఉన్నాయి. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడ్డాయి. కొన్ని కాలేజీలు ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఫీజు రీఎంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రభుత్వమే విస్మరించిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ. 8,000 కోట్ల ఫీజు బకాయిలు పేరుకుపోయాయని ఆయన లేఖలో పేర్కొన్నారు. బండి సంజయ్ పేర్కొన్న వివరాల ప్రకారం, ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. అధ్యాపకులకు జీతాలు, సిబ్బందికి భత్యాలు, కాలేజీల నిర్వహణ ఖర్చులు కూడా భరించలేని స్థితిలో ఉన్నాయని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజినీరింగ్ కళాశాలలు మూతపడటం ప్రారంభించాయని బండి సంజయ్ హెచ్చరించారు. విద్యార్థులకు ఫీజులు చెల్లించనిదే సర్టిఫికెట్లు- ఇవ్వడం లేదని, దీంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల మధ్య వాగ్వాదాలు తీవ్రమై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళ్లుతున్నాయని అన్నారు.

అసెంబ్లీ సాక్షిగా ఫీజు బకాయిలను వన్ టైం సెటిల్ మెంట్ చేయాలని ఒకసారి, మరోసారి 12 వాయిదాల్లో చెల్లిస్తామని ముఖ్యమంత్రి మాట ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ మాటలను విస్మరించడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. ఈ విద్యా సంవత్సరం నుండే బకాయిలను నిర్దీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. బండి సంజయ్ ప్రభుత్వానికి హితవు పలుకుతూ, విద్యార్థుల భవిష్యత్తును, కళాశాలల మనుగడను దృష్టిలో పెట్టు-కుని తక్షణమే బకాయిల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న అలసత్వం లక్షలాది మంది విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మానసిక క్షోభ కలిగిస్తోందని తీవ్రంగా విమర్శించారు.

## యాదాద్రిని దర్శించుకున్న సుందరాంగులు

### పోచంపల్లిలోనూ ఇక్కత్ చీరలపై మక్కువ

**యాదగిరిగుట్ట:** మిస్‌వరల్డ్ పోటీ కోసం హైదరాబాద్ చేరుకున్న అందగత్తెలు వివిధ ప్రాంతాలను సందర్శిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ నుంచి బ్యాటరీ వాహనాల్లో చేరుకున్న సుందరీమణులు అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ ఏఈవో భాస్కర్ తదితరులు ఉన్నారు. అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రతను పర్యవేక్షించారు. టూరిజం విలేజ్‌గా గుర్తింపు తెచ్చుకున్న పోచంపల్లిని ఆఫ్రికా ఖండానికి చెందిన 25 దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. వారికి స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఇక్కత్ చీరల ప్రత్యేకత, తయారీ విధానాన్ని విదేశీ అతిథులు పరిశీలించారు. పలువురు భామలు స్వయంగా చీరలను నేసి సంబరపడ్డారు.

## ఈ అధికారం మీకెవరు ఇచ్చారు?

**న్యూఢిల్లీ:** తమిళనాడు గవర్నర్ విషయంలో తీర్పుసందర్భంగా రాష్ట్రపతిని కూడా ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం తీరుపై రాష్ట్రపతి ముర్ము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అధికారం మీకెవరు ఇచ్చారో చెప్పాలని స్పష్టం చేశారు. ఈ మేరకు పలు ప్రశ్నలను సంధించారు. శాసనసభలో ఆమోదించిన బిల్లులను పరిశీలన పేరుతో గవర్నర్లు, రాష్ట్రపతి నెలల తరబడి జాప్యం చేస్తుండటంపై ఇటీవల సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది.

తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న రాష్ట్రపతి, గవర్నర్లు గడువులోగా బిల్లులు ఆమోదించాల్సిదేనని ధర్మాసనం ఆదేశించింది. అయితే, తాజాగా అత్యున్నత న్యాయస్థానం నిర్ణయాన్ని భారత ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము తీవ్రంగా ఖండించారు. ఈ ఆదేశాలు రాజ్యాంగం ప్రకారం ఎలా చెల్లుబాటు అవుతాయని సుప్రీంను ప్రశ్నిస్తూ 14 ప్రశ్నలను సంధించారు. తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్ కేసులో ఏప్రిల్ 8న సుప్రీంకోర్టు రాష్ట్ర బిల్లులపై రాష్ట్రపతి, గవర్నర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని తీర్పు వెలువరించింది. గడువులోగా ఆమోదించడమో, వెనక్కి తిప్పిపంపడమో ఏదొకటి చేయాలని స్పష్టం చేసింది. బిల్లులు ఆమోదించకపోతే ఎందుకనే కారణాలు కచ్చితంగా చెప్పాలని తెలిపింది. ఈ తీర్పు తర్వాత కూడా ఇలాగే చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని, రాజ్యాంగ అధికరణం 142 ప్రకారం గవర్నర్ల నిష్క్రియాపరత్వాన్ని న్యాయ సమీక్ష చేసేందుకు సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని జస్టిస్ జేబి పార్డివాలా, ఆర్ మహదేవన్ ధర్మాసనం వెల్లడించింది. అయితే, సుప్రీం ఇలా కాలపరిమితి విధించడంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేది లేనప్పుడు ఈ తీర్పు ఎలా ఇవ్వగలరని రాష్ట్రపతి ముర్ము అత్యున్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. జస్టిస్ జేబి పార్డివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్ ఇచ్చిన 415 పేజీల తీర్పును సమీక్షించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143(1) కింద రాష్ట్రపతికి ఉన్న అరుదైన అధికారాలను ఉపయోగించి 14 ప్రశ్నలపై సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు.

## రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు

గుంటూరు: కొంతమంది పోలీస్ అధికారులు చట్టాన్ని అతిక్రమిస్తున్నారు.. వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదు.. నిబంధనలు అతిక్రమించిన పోలీసు అధికారులను ఎవర్ని వదలం.. కచ్చితంగా చట్టం ముందు దోషులుగా నిలబెడతామని మాజీ మంత్రి అంబటి రాంబాబు హెచ్చరించారు.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి కొద్ది రోజుల్లో సంవత్సరం కావస్తుంది.. వైసీపీ గత 5 ఏళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి, విశ్వసనీయత, ప్రజల కొనుగోళ్లు అన్ని బాగున్నాయి.. రాష్ట్రం అభివృద్ధి చెందింది.. కూటమి ఏడాది పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రం తిరోగమనం దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు.. వైఎస్ జగన్ ను ఏ విధంగా ఇబ్బంది పెడదాం అనే ధ్యాస తప్ప ప్రభుత్వానికి ఏమీ లేదు.. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన తప్ప ఏమీ లేదు.. ప్రజలు సూపర్ సిక్స్ హామీలు ఎక్కడ అని ప్రశ్నిస్తున్నారని అంబటి అన్నారు.. వైఎస్ జగన్ మొదట బిజినెస్‌లో భాగంగా భారతి సిమెంట్ ను ప్రారంభించారు. లేని పోనీ కారణాలు చూపించి భారతి సిమెంట్ సంస్థ సెక్రెటరీ బాలాజీ గోవిందప్పను విజయవాడ జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు అంబటి రాంబాబు.. దేశంలో ఎక్కడ లేని విధంగా ఐజీ స్థాయి వ్యక్తిని అరెస్ట్ చేస్తున్నారు. ఈ విధంగా ఇండస్ట్రీ ప్రతినిధులను భయపెడితే ఏ విధంగా ఏపీకి పరిశ్రమలు వస్తాయి.? అని ప్రశ్నించారు.. రౌడీ మాములు ఇవ్వకపోతే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వమని కూటమి ప్రజా ప్రతినిధులు తెగేసి చెప్తున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రజా ప్రతినిధులు బరితెగించి మరి దోచుకుంటు-న్నారు. కప్పం కట్టలేదని పల్నాడు జిల్లాలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు సిమెంట్ కంపెనీలు మూసేయించాడు అని ఫైర్ అయ్యారు.. జాతీయ రహదారి కాంట్రాక్ట్ ల కోసం సీఎం రమేష్ , నారాయణరెడ్డి లాంటి పెద్ద పెద్ద నాయకులు కొట్టుకుంటున్నారు. దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి, ఏడాది పాలన పూర్తి చేశారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఓటు- వేశామని బాధ పడుతున్నారు.. గత ఐదేళ్ల వైసీపీనే బాగుంది అని ప్రజలు చెప్పుకుంటు-న్నారని వ్యాఖ్యానించారు.. ఇక, రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధి రెవిన్యూ తగ్గిపోయిందన్న రాంబాబు.. మోసానికి మారుపేరు చంద్రబాబు. అసలు ఒక పథకం అమలు చేయడానికి ఎంత బడ్జెట్ కావాలి, మీరు కేటాయిస్తుంది ఎంత..? అని ప్రశ్నించారు.. ప్రజలు మిమ్మల్ని ఎందుకు నమ్మాలని మాజీ మంత్రి అంబటి రాంబాబు నిలదీశారు..

# రెడ్ బుక్‌ను వదిలేది లేదు

అనంతపురం: రెడ్ బుక్ మరువను... కేడర్‌ను ఇబ్బంది పెట్టిన వారిని వదలనని అంటూ మంత్రి నారా లోకేష్ మరోసారి స్పష్టం చేశారు..ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేయలేనిది 11నెలలో చేసి చూపించాం అని లోకేష్ అన్నారు.. కరెంటు చార్జీలు పెంచమని చెప్పాం. జగన్ నిర్వాకం వల్లే ట్రూ అప్ చార్జీలు వేయాల్సి వస్తోంది. దీనిపై మనం మాట్లాడకపోతే దెబ్బతింటాం. 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ఇచ్చాం. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయి. అనంతపురానికి రూ. 22వేల కోట్ల విలువైన భారీ సోలార్ విండ్ ప్రాజెక్టు వస్తోంది. విశాఖకు టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ వస్తోంది. రాబోయే ఐదేళ్లలో మనపిల్లలకు ఉద్యోగాలు వస్తాయన్నారు.. ప్రతి కార్యకర్త మన ప్రభుత్వం చేసింది చెప్పుకోవాలి, భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా 4వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అవ్వతాతలకు అండగా నిలిచేందుకే పెన్షన్ పెంచాం, ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నాం. వాటిగురించి పార్టీ కార్యకర్తలంతా ప్రజల్లోకి వెళ్లి మాట్లాడాలని పిలుపునిచ్చారు.. గుంతకల్లు నియోజకవర్గం గుత్తి సమీపంలోని రామరాజుపల్లిలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న లోకేష్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే కసితో పనిచేయాలి. బాబు సూపర్ – 6, బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ–లో పార్టీ తరపున పలు హామీలు ఇచ్చాం. ఒక్కొక్కటిగా వాటిని అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు-న్నాం. 11 నెలల ప్రజాప్రభుత్వంలో వృద్ధాప్య పెన్షన్ 4వేలకు, వికలాంగ పెన్షన్ 6వేలకు పెంచాం. రాష్ట్రవ్యాప్తంగా పేదల ఆకలితీర్చే అన్నక్యాంటీ-న్లు ప్రారంభించాం. ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేస్తున్నాం. ఈ పథకంలో నిబంధనలు సడలించి లబ్ధిదారుల ఎకౌంట్ లో నేరుగా డబ్బులు చేయాలని నిర్ణయించాం. మత్స్యకారులకు ఆర్థికసాయం అందించాం, చేనేతలకు 200 యూనిట్ల విద్యుత్ ఇచ్చాం. రోడ్లపై గుంతలన్నీ పూడ్చుకుంటూ వస్తున్నాం. జూన్ మాసంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు ఇస్తాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ ముందుకెళ్తున్నాం అని తెలిపారు.. అయితే, మన ప్రభుత్వం స్కూళ్లు మూసివేస్తుందని వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు నారా లోకేష్. ఒక్క పాఠశాలను కూడా మూయడం లేదు. అది మన లక్ష్యం కాదు. ఒక క్లాస్ కు ఒక టీచర్ ఉండాలన్నదే మన ధ్యేయం. మన ప్రభుత్వంలో వచ్చేనాటికి కేవలం 1200 స్కూళ్లలో క్లాసుకో టీచర్ ఉంటే, ఇప్పుడు 9800 మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఉన్నాయి. గతంలో ప్రభుత్వ స్కూళ్లలో 45లక్షల మంది విద్యార్థులు ఉండగా, ఇప్పుడు 33లక్షలకు పడిపోయారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తీర్చిదిద్దుతాం. మంత్రి నారాయణ సహకారంతో ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో మంచి ఫలితాలు వచ్చాయి. మన ప్రభుత్వం జూన్ మాసానికి సంవత్సరం అవుతుంది. జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా అన్నీచేస్తాం. బీజేపీ, జనసేన పార్టీతో కలిసి పొత్తుతో పోటీ–చేశాం. నామినేటెడ్ పదవుల విషయంలో వారితో మాట్లాడి పదవులు ఇస్తున్నాం. కొందరు వైసీపీ వాళ్లు అపోహలు సృష్టిస్తున్నారు, వక్ఫ్ సవరణలు ప్రతిపాదించి ముస్లిం సోదరులకు అండగా నిలిచాం. ఎవరికీ ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత టీడీపీ చూసుకుంటుంది. జనసేనతో కలిసి పోటీ- చేశాం, భవిష్యత్తులో కలిసే ప్రయాణం చేస్తాం, మా మధ్య ఎలాంటి అరమరికలు లేవు అని స్పష్టం చేశారు..దేశవ్యాప్తంగా విశాఖ స్టీల్ తప్ప అన్ని ప్రైవేటీకరిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సాయం చేస్తున్నారు. వైసీపీ వాళ్లు చిచ్చుపెట్టాలని చూస్తారు, సమర్థవంతంగా తిప్పికొట్టండి అని లోకేష్ పిలుపునిచ్చారు.. పార్టీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ లేనివిధంగా ప్రజలు కూటమికి 94శాతం సీట్లు- ఇచ్చారు. సునామీ మాదిరి ప్రజలు ఇచ్చిన తీర్పుతో చరిత్ర తిరగరాశాం, దీనివెనుక కార్యకర్తల కష్టం, త్యాగాలు ఉన్నాయి. నాలుగున్నర దశాబ్ధాల్లో అధికారం, ప్రతిపక్షం రెండూ చూశాం. అయితే గత అయిదేళ్ల లాంటి అరాచక పాలన ఇదివరకెన్నడూ చూడలేదన్నారు.. ఇక, టీడీపీ రెండేళ్లకోసారి చేపట్టే సభ్యత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా చేసి చూపించారు. భారత్ లో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు టీ-డీపీకే సొంతం. దానికి కార్యకర్తల కష్టమే కారణం. కార్యకర్తల బీమాను అయిదులక్షలకు పెంచాం, పేదపిల్లలకు నిరంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అందిస్తున్నాం. కార్యకర్తలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటాం అన్నారు...ఇక, పార్టీ కేడర్ ఎర్ర బుక్ గురించి అడుగుతున్నారు. మన కార్యకర్తలను ఇబ్బందులు పెట్టిన వారిని వదలను.. నా అంతట నేనుగా ఎవరితో గొడవపెట్టు-కోను, మన జోలికి వస్తే మాత్రం వదలను అంటూ హెచ్చరించారు నారా లోకేష్. గత ప్రభుత్వంలో మద్యంలో ఎంత కుంభకోణం జరిగిందో రాష్ట్రమంతా చూస్తున్నారు. ప్రజలను చైతన్య వంతులను చేసి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కొంచెం సమయం ప-÷-టటొ-చ్చు. కార్యకర్తలు అహంకారం లేకుండా ప్రజల్లోకి వెళ్లి వారి చుట్టూ తిరగాలన్నారు.. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కేడర్ కు చేరవేసేందుకు మహానాడు తర్వాత కొత్త యాప్ మై టీడీపీ పేరుతో కొత్త యాప్ విడుదల చేస్తాం. కెఎస్ఎస్, బూత్, క్లస్టర్, అందరికీ ఒకే యాప్ ద్వారా కార్యక్రమాలపై సందేశాలు పంపిస్తాం. ఈనెల 18,19,20 నియోజకవర్గ స్థాయిలో మినీ మహానాడు జరుగుతుంది. 27,28, 29 కడపలో మన పెద్దపండుగ మహానాడు జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కార్యకర్తలంతా ఉత్సాహంగా పాల్గొనాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు..

# వక్ఫ్ సవరణ బిల్లు చెల్లుబాటు కేసు

న్యూఢిల్లీ:వక్ఫ్ సవరణ చట్టం 2025 రాజ్యాంగ చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై మే 20న విచారణ చేపడతామని సుప్రీంకోర్టు గురువారం వెల్లడించింది. ఈ కేసులో మధ్యంతర ఉపశమనం అవసరమా కాదా అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ ఎ.జి.మసిహ్‌లతో కూడిన ధర్మాసనం పరిశీలించనుంది. అప్పటివరకు, కేంద్ర ప్రభుత్వం చట్టంలోని నిబంధనలు అమలు చేయదని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇచ్చిన హామీ కొనసాగుతుందని ధర్మాసనం తెలిపింది. ఈ పిటిషన్‌ల విచారణ నుండి భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తప్పుకున్న సంగతి తెలిసిందే. ఈ నెల 13న తాను పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో ఈ అంశంపై ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయాలనుకోవడం లేదని లేదా రిజర్వ్ చేయాలని కూడా అనుకోవడం లేదని మే 5న విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. ఈ వక్ఫ్ సవరణ చట్టాన్ని సవలు చేస్తున్న పిటిషన్‌లపై తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ బి.ఆర్.గవారు నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతుందని అన్నారు. విచారణను నేటికి వాయిదే వేశారు.

## ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేయాల్సిందే

న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత్‌కు అంతర్జాతీయ సమాజం నుంచి మంచి మద్దతు లభిస్తుందని భారత విదేశాంగమంత్రి ఎస్ జై శంకర్ అన్నారు. పహల్గామ్ దాడి తర్వాత, భారతదేశం సింధు జల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. ఈ నిర్ణయంపై మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా నిలిపివేసే వరకూ ఈ ఒప్పందం నిలిపివేయబడుతుందన్నారు. ఈ క్రమంలో కశ్మీర్‌పై చర్చించాల్సిన ఒకే ఒక అంశం ఉందన్నారు. అది పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించిన భారత భూభాగాన్ని ఖాళీ చేయడం. దీని గురించి చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని జైశంకర్ మరోసారి స్పష్టం చేశారు.

కశ్మీర్ సమస్యపై ఎస్.జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో మూడో దేశం జోక్యం అవసరం లేదని, ఇది భారత్–పాకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక అంశమని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత సైన్యం పాకిస్థాన్ ఉగ్రవాద మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసినట్లు కేంద్రమంత్రి చెప్పారు. పాకిస్థాన్ సైన్యాన్ని కాకుండా,ఉగ్రవాద కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని ముందే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. అయినప్పటికీ, పాకిస్థాన్ ఈ సలహాను పట్టించుకోలేదన్నారు. భారతదేశంపై చేసిన దాడికి మా సైన్యం గట్టి ప్రతీకారం తీర్చుకుందన్నారు. శాటిలైట్ చిత్రాలు ఈ ఆపరేషన్‌లో పాకిస్థాన్‌కు జరిగిన భారీ నష్టాన్ని, భారతదేశానికి అతి తక్కువ నష్టాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయని జైశంకర్ గుర్తు చేశారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందన్నారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత తీవ్రవాద రెసిస్టెన్స్ ఫ్రంట్ ఉగ్రవాద సంస్థను నిషేధించాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ డిమాండ్ చేసింది. ఈ సంస్థకు వ్యతిరేకంగా ఆధారాలను సమర్పించేందుకు భారత్ సిద్ధంగా ఉంది.

ఉదయం



# అయిదుగురు బాలురు మృతిపై

## కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత దిగ్భ్రాంతి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఈత కోసం చెరువులు దిగి అయిదుగురు బాలురు మృతి చెందడంపై జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.సవిత దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు తన సానుభూతి వ్యక్తంచేశారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని మంత్రి సవిత వెల్లడించారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం మల్లేపల్లెలో చెరువులో ఈతకు దిగి తరుణ్, చరణ్, పార్థు, హర్ష, దీక్షిత్, తరుణ్ యాదవ్ మృత్యువాతపడడంపై మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. సెలవులకు వచ్చిన బాలురు ఇలా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు మంత్రి సానుభూతి వ్యక్తంచేశారు. బాలుర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా ఉంటామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు. వేసవి సెలవులు కావడంతో, విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తమ పిల్లలను చెరువులు, నీటి గుంతలు, నదులు, ఇతర నీటి ప్రవాహాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని మంత్రి సవిత సూచించారు.

# జర్నలిస్ట్ సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

## అధ్యక్ష కార్యదర్శులుగా మల్లేశ్వరరావు, అర్జున్.

**డుంబ్రిగూడ మే 15 (ఉదయం న్యూస్)**



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ స్థానిక మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి మండల గౌరవ అధ్యక్షులు ఎస్. సంజీవరావు( వార్త) అధ్యక్షతన ఈ ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం తన వంతు కృషితో పని చేస్తానన్నారు. మండల స్థాయిలో సమస్యలు పరిష్కారం కానట్లయితే జిల్లాస్థాయి కమిటీ పెద్దల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని చెప్పారు. ఫెడరేషన్ కమిటీ సభ్యులు అందరూ ఎటువంటి విభేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఐకమత్యంతో మెలగాలని సూచించారు. ఈ ఎన్నికల్లో

శెట్టి. మల్లేశ్వరరావు అధ్యక్షుడిగా( విశాలాంధ్ర) ఉపాధ్యక్షులుగా జె. సింహాచలం( ఆంధ్రపత్రిక) కార్యదర్శిగా ఎం. అర్జున్ (ఆంధ్రప్రభ) కోశాధికారిగా ఎం. చక్రధర్( జ్యోతి) సహాయ కోశాధికారిగా ఎం. జగదీష్ నవ సూర్య( కానుక) ఈ ఎన్నికకు కమిటీ సభ్యులు ఎస్. గేన్ను,( ఉదయం) ఎం రాంప్రసాద్( పబ్లిక్) టి. సాంబమూర్తి( ఆంధ్ర న్యూస్) ఎం అప్పలరాజు( విజన్ ) ఎం స్వామి (ప్రజాశక్తి) కె భాస్కరరావు (విశాఖ టుడే) ఎస్ కృష్ణ (ఆంధ్ర పదం) తదితరులు మద్దతు పలికారు.

# జిల్లాలోని గురుకుల పాఠశాలలో నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

గురువారం సమీకృత కార్యాలయ సముదాయం లోని కలెక్టర్ ఛాంబర్ లో 6 మైనారిటీ గురుకులాల్లో 5వ తరగతిలో ప్రవేశం కొరకు కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ఇటీవలే కాస్మోటిక్ చార్జీలు పెంచినారని 2025-2026 సంవత్సరానికి గాను 5వ తరగతిలో మైనార్టీ గురుకులాల్లో రిజిస్ట్రేషన్ చేసుకుని అడ్మిషన్ పొంద వలసిందిగా ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎల్ సి సుధా రాణి, మరియు సిద్దిపేట జిల్లాలోని మైనారిటీ పాఠశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# పిడుగురాళ్లలో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి

## శంకుస్థాపన చేసిన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 15 :**



పిడుగురాళ్ల - జానపాడు (ఆర్ఓబి) రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకం ను గురువారం నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు చేతుల మీదగా ప్రారంభించారు. గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ పిడుగురాళ్ల రైల్వే కి మి 73/0-1, జూలకల్లు పిడుగురాళ్ల రహదారి కి. మి 10/340 వద్ద యల్. సి. నం. 64కు 52 వేల కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన రైల్వే ఓవర్ బ్రిడ్జి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ బాబు, జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, యువ నాయకులు యరపతినేని నిఖిల్, గురజాల ఆర్డిఓ మురళి కృష్ణ , మున్సిపల్ కమిషనర్ పి. శ్రీధర్, పిడుగురాళ్ల తహసిల్దార్ జె మధుబాబు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్..

ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు వెల్లి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి పరిశీలించారు. .ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



**ఈ రోజు (15-5-2025) రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో నంద్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు.**

# కోవెలకుంట్ల పాండురంగ స్వామి రథోత్సవంలో పాల్గొన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లి నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణంలోని వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

నేడు కోవెలకుంట్ల పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది, నిర్వాహకులు..

ఆ తరువాత స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్యంత వైభవంగా జరిగే పాండురంగ విఠలేశ్వర స్వామి రథోత్సవం వేడుకల్లో పాల్గొన్న మంత్రి..

రంగ రంగ వైభవంగా జరిగిన పాండురంగ స్వామి రథోత్సవం కార్యక్రమంలో భక్తులు, కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి పాలుపంచుకున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



# పాక్ అణ్వాయుధాల గుట్టు తేల్చాలి

న్యూఢిల్లీ: బాధ్యతలేని, దుష్ట పాకిస్థాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడం ఎంత వరకు క్షేమం అని ప్రపంచ దేశాల్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. కాశ్మీర్‌లో పర్యటించిన సందర్భంగా

శ్రీనగర్‌లోని బాదామి బాగ్ కంటోన్మెంట్‌లో గురువారం ఆయన మాట్లాడారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పాకిస్థాన్ వద్ద న్యూక్లియర్ ఆయుధాలు ఉండడం ఎంత వరకు సమంజసం అని రాజ్‌నాథ్ అడిగారు. అంతర్జాతీయ అణు ఇంధన ఏజెన్సీ .. పాకిస్థాన్ అణ్వాయుధాలను తన ఆధీనంలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన దాడిలో.. కిరానా హిల్స్ సమీపంలోని నూర్‌ఖాన్ ఎయిర్‌బేస్‌ను భారతీయ వైమానిక దళాలు దాడి చేశాయి. అయితే ఆ ఎయిర్‌బేస్ వద్ద న్యూక్లియర్ వార్‌హెడ్స్‌ను పాకిస్థాన్ దాచిపెట్టినట్లు తెలుస్తోంది. దాడి జరగడం వల్ల ఆ న్యూక్లియర్ వార్‌హెడ్స్ నుంచి అణుధార్మికత రిలీజ్ అవుతున్నట్లు- ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో శ్రీనగర్ పర్యటనలో రక్షణ మంత్రి తన ప్రసంగంలో ఆ అంశాన్ని ప్రస్తావించారు.

పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్ ప్రజల్లో పాకిస్థాన్, ఉగ్రవాదులపై ఆగ్రహం వ్యక్తం అయ్యిందని, జమ్మూకశ్మీర్ ప్రజలకు సెల్యూట్ చేస్తున్నానని, శుత్రవులను నాశనం చేసిన శక్తి ఇక్కడ ఉందని, పాకిస్థానీ చౌకీలు, బంకర్లను ధ్వంసం చేసిన తీరుతో శత్రుదేశం షాక్‌కు గురైందన్నారు. కిష్టమైన పరిస్థితుల్లో ఇక్కడ మీతో ఉండడం గర్వంగా భావిస్తున్నానని, ఆపరేషన్ సింధూర్ సమయంలో మీరు చేసిన పని పట్ల దేశం గర్వంగా ఉందన్నారు. రక్షణ మంత్రి కన్నా ముందు తాను దేశ పౌరుడినని, ఓ మంత్రిగానే కాకుండా, ఓ పౌరుడిగా ధన్యవాదాలు చెబుతున్నట్లు రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

జమ్మూకశ్మీర్‌లో పర్యటిస్తున్న రాజ్‌నాథ్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది స్వాగతం పలికారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ఉగ్ర శిబిరాలు ఎక్కడ ఉన్నా నాశనం చేస్తామని చెప్పారు. -టె-ర్రరిస్టులతో పోరాడి ప్రాణత్యాగాలు చేసిన జవాన్లకు శిరస్సు వంచి నివాళు లర్పిస్తున్నట్లు- పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనేది కేవలం ఒక పేరు మాత్రమే కాదని.. అదొక కమిట్‌మెంట్ అని పేర్కొన్నారు. భారత్‌పై ఉగ్రదాడి జరిగితే.. దానిని యుద్ధ చర్యగానే పరిగణిస్తామన్నారు. మన దళాలు అద్భుతంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా వారి మధ్య ఉన్నందుకు గర్వంగా ఉందని పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి మృతులకు ఆయన నివాళులర్పించారు. ఇక ఈ పర్యటనలో భాగంగా పాకిస్థాన్ షెల్లింగ్‌లో దెబ్బతిన్న ప్రాంతాలను ఆయన సందర్శించారు. ఇక మన దళాల సంసిద్ధతను ఆయన పర్యవేక్షించనున్నారు. దీనిలోభాగంగా చినార్ కోర్ ప్రధాన కార్యాలయాన్ని ఆయన సందర్శించి.. ఆర్మీ, వాయుసేన సిబ్బందితో మాట్లాడనున్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ మంత్రి జమ్మూకశ్మీర్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.అంతకుముందు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కూడా జమ్మూకశ్మీర్‌లోనే పర్యటించారు. ఆయన నేడు చినార్‌కోర్‌లోని డాగర్స్ డివిజన్‌లోని అన్ని ర్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సరిహద్దుల వద్ద నిర్భయంగా, అప్రమత్తంగా ఉన్నారని అభినందించారు.

# శాంతి మంత్రాలకు చింతకాయలు రాలవు!

భారత్‌తో యుద్ధం గెలిచామని తమ సొంత ప్రజలను నమ్మించేందుకు పాక్ చేయని ప్రయత్నం లేదు. చివరకు విజయోత్సవాలను కూడా నిర్వహించుకుంది. ట్రంప్ కూడా తనవల్లనే యుద్ధం ఆగిందని ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచార కండూతి ఇద్దరిలోనూ కనిపిస్తోంది. అయితే ఇందులో ఏది నిజమో భారత్‌ను చూస్తే తెలుస్తుంది. పాక్ ఎందుకు కాళ్లబేరానికి వచ్చిందో చెప్పాలి. ప్రపంచాన్ని బెదిరించి పబ్బం గడుపు కునే దుస్థితిలో ట్రంప్ ఉన్నారు. అడుక్కుతినే దుస్థితిలో పాక్ ఉంది. పాక్ ముందు నుంచి నిజాయితీ ఉన్ దేశంగా పేరు సంపాదించుకోలేదు.యుద్ధాన్ని తానే ఆపానని ఓ వైపు డొనాల్డ్ ట్రంప్ ప్రచారం చేసుకుం టుంటే...మరో వైపు పాకిస్తాన్ తామే యుద్ధంలో గెలిచామని ప్రచారం చేసుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్, పాకిస్తాన్‌లు చేసుకుంటున్న ప్రచారంపై అమెరికాతో సహ ప్రపంచ దేశాలు నివ్వెరపోయి చూస్తున్నాయి. భారత్ దెబ్బకు దిమ్మతిరిగి మైండ్ బ్లాక్ అయిన పాక్..నిజాయితీగా బతకాలన్న ఆలోచన చేయడం లేదు. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం కాల్పులు మొదలైన మూడు రోజులకే ముగిసిన సంగతి తెలిసిందే. ఎందుకు ముగిసాయన్నది పాక్‌కు బాగా తెలుసు. భారత్ కొట్టిన దెబ్బకు పాక్ కూసాలు కదిలిపోయాయి. మిస్సైల్స్, డ్రోన్ల దాడి కారణంగా భారీ ఆస్తినష్టం సంభవించింది. ఒకరకంగా పాక్‌పై కోలుకోలేని దెబ్బ పడింది. యుద్ధం ఇలాగే కొనసాగితే దేశం సర్వ నాశనం అవుతుందని పాక్ భావించింది. వెంటనే కాళ్ల బేరానికి వచ్చింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సాయంతో కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. దీంతో కాల్పుల కొనసాగింపు ఆగిపోయింది. అయితే భారత్ మాత్రం ఆపరేషన్ సింధూర్ నిలిచి పోయిందని, ఎప్ఉడైనా కొనసాగుతుందని గట్టిగా హెచ్చరించింది. మోడీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగం తరవాత దేశంతో పాటు, ప్రపంచానికి కూడా భారత్ సత్తా ఏమిటో మరోమారు తెలిసిపోయింది. ఇండియా దెబ్బకు తోకముడిచిన కుక్కలా పాకిస్తాన్ బిక్కచచ్చిపోయింది. దాడులు, కాల్పుల విరమణ కోసం పరుగులు తీసింది. యుద్ధంలో పాకిస్తాన్ దారుణంగా దెబ్బతింది. ఇండియా డిప్లమేటిక్‌గా.. మిలటరీ పరంగా విజయం సాధించింది. ఇండియా ఎందుకు విజయం సాధించిందనే దానికి పటిష్టమైన నాయకత్వం, మిటిటరీ ఆధునీకరణ అని చెప్పక తప్పదు. గత కొన్ని వేల సంవత్సరాలుగా పరాయి పాలనలో మగ్గిన భారత్ స్వయం సమృద్ధి సాధించి, సైనికంగా బలోపేతం అయ్యింది. ఎదుటి వారు దాడిచేస్తే దెబ్బ కొట్టాల్సిందేనన్న లక్ష్యంతో పనిచేస్తోంది. చెంపకుచెంప కాదు...కాల్లు విరగ్గొడతామన్న ధైర్యాన్ని చూపిస్తోంది. ఈ విషయం పాకిస్తాన్‌కే బాగా తెలుసు. వరుసగా ఉగ్రదాడులతో భారత్‌ను దెబ్బకొట్టాలని చూసిన పాక్ ఇప్పుడు దెబ్బతింది. ఇక జీవితంలో మరువలేని అనుభవాన్ని సంపాదించింది. ఇకనుంచి ఉగ్రదాడులకు దాడులతోనే భారత్ సమాధానం చెబుతుందన్న విషయం ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఇకపోతే ఇప్పుడు అందరి చూపు.. పాకిస్తాన్ టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్న విషయం వైపే ఉంది. టెర్రరిస్టులు చనిపోయినపుడు ఆర్మీ అధికారులు యూనిఫామ్‌లో అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంటే దానర్థం.. అక్కడి టెర్రరిస్టులకు.. ఆర్మీ వాళ్లకు తేడా లేదని. పాక్ చరిత్ర గురించి బాగా తెలిసిన వారు..ఈ రెంటికీ విడదీయరాని సంబంధం ఉందని గుర్తించారు. ఇండియాతో యుద్ధం చేసి ఓడిపోయిన ప్రతీసారి తామే గెలిచామని పాకిస్తాన్ జబ్బలు చరుచుకుంటోంది. అందుకే ఉగ్రవాదులకు ఊతమిచ్చే చర్యలను పక్కన పెట్టి పాకిస్తాన్ తన సొంత ఇంటిని శుభ్రం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక బంగ్లా యుద్ధంనాటి 1971తో పోల్చితే మన దేశం ఆర్థికంగా ఎన్నో రెట్లు బలపడింది. మన సైనిక శక్తి పాటవాలు కూడా అనేక రెట్లు పెరిగాయి. అందుకే డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులు చేసినప్పటికీ సమర్థంగా తిప్పి కొట్టాం.

అలాగే ప్రతిదాడితో దాని పక్కటెముకలను విరగొట్టాం. మనవైపు చెప్పుకోదగిన నష్టం ఏమీ జరగలేదు. అంతర్జాతీయ సమీకరణాలు... 1971లో పాక్‌కు దన్నుగా అమెరికా, బ్రిటన్, చైనా వంటి దేశాలు నిలవగా... మన దేశానికి సమైక్య రష్యా మాత్రమే అండగా ఉండింది. ఇప్పుడు వాతావరణం మారింది. భారత్ శాస్త్ర సాంకేతికరంగంలో దూసుకు పోతోంది. భారతదేశం కూడా బలమైన ఆర్థిక శక్తిగా ఎదుగుతోంది. దీంతో భారత్ నుంచి ముప్పు తప్పదని భావించిన చైనా మనతో శత్రుత్వం పెంచుకుంటోంది. చైనాకు సామంత దేశంగా ఉండటానికి భారత్ ఎప్పటికీ అంగీకరించదు. ఈ కారణంగా చైనా వ్యూహాత్మకం గా పాకిస్థాన్‌ను చేరదీస్తోంది. దాయాది దేశానికి వివిధ రూపాల్లో సహాయం చేస్తోంది. మొన్నటికి మొన్న కూడా సైనికి సాయం చేసి భంగపడింది. అందుకే అరుణాల్ విషయంలో పేచీలు పటెట్ఇ కెలక్కుంటోంది. ఇక అమెరికా కూడా చైనా ఎదుగుదలను నిరోధించే క్రమంలో దానితో సై అంటోంది. భవిష్యత్తులో చైనాతో తలపడాల్సి వస్తే భౌగోళికంగా పాక్ భూభాగం అమెరికాకు కావాలి. ఈ కారణంగా ఉగ్రవాదంపై తమది రాజీ లేని పోరు అంటూనే అమెరికా దొడ్డి దారిన పాకిస్థాన్‌కు సహాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో

సైనికపరంగా అత్యంత శక్తిమంతంగా ఉన్న రష్యా మాత్రమే ఎప్పటికైనా మనకు అంతో ఇంతో అండగా నిలవొచ్చు. పశ్చిమ దేశాలతో ఉన్న వైరం కారణంగా రష్యా కూడా చైనాకు పూర్తి వ్యతిరేకంగా వ్యవహరించే పరిస్థితి లేదు. ఈ కారణంగానే ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాకిస్థాన్‌కు ఆర్థిక సహాయం చేయవద్దని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు భారత్ విజ్ఞప్తి చేసినా..డే వంద కోట్ల డాలర్ల సహాయం అందించడానికి అంగీకారం తెలిపింది.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ



**ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

**కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం**

బద్వేలు ఉదయం ప్రతినిధి

కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ఔట్ ఆఫ్ స్టాక్.?

**అనేక జిల్లాల్లోని రేషన్ షాపుల ముందు దర్శనమిస్తున్న నో స్టాక్ బోర్డులు**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నెల 15వ తేదీ లోపు లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, రేషన్ షాపులకు చేరుకొని సన్న బియ్యం,పథకం ప్రారంభించిన నెల రోజులకే ఇంత నిర్లక్ష్యమేంటని ప్రశ్నిస్తున్న లబ్ధిదారులు లబ్ధిదారుల ఒత్తిడి తట్టుకోలేక గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మూడు జిల్లాల్లో ఉన్న రేషన్ షాపుల ముందు నో స్టాక్ బోర్డును పెట్టుకున్న డీలర్లు ఇప్పటికే సన్నబియ్యంలో అధికమొత్తంలో నూకలు వస్తున్నాయని, డీలర్లు సమయపాలన పాటించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు. 15వ తేదీ వచ్చినా చాలా మందికి సన్న బియ్యం అందలేదని గడువు పెంచాలని డిమాండ్ చేస్తున్న లబ్ధిదారులు.

# కేంద్రం ఆధీనంలోకి ఉపాధి:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఇక పూర్తి స్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లిపోనుంది.
రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణ సైతం ఉండకుండా కేంద్రం అంతా తానై పథకాన్ని నడపనుంది. ఉపాధి హామీ పథకానికి ఏటా కేంద్రం బడ్జెట్‌లో నిధులను కేటాయిస్తోంది. అయితే, నిధుల ఖర్చు, పనుల గుర్తింపు తదితర వాటిని అమలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునేది. దీంతో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకుంటున్నాయనే విమర్శలున్నాయి. ఈ క్రమంలో అక్రమాలు అరికట్టి పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం ప్రత్యేకంగా యుక్తధార్, పేరిట యాప్ తీసుకొ చ్చింది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 31 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 31 చోట్ల యుక్తధార్ పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులు చేపడుతున్నారు. యాప్‌పై అవగాహన కల్పించేందుకు ఉపాధి హామీ సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక సదస్సులను నిర్వహిస్తున్నారు. సర్వం యాప్ ద్వారానే:ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఉపాధి పనుల గుర్తింపు దగ్గర నుంచి పనులకు వచ్చే కూలీల వివరాలు, బిల్లుల చెల్లింపులు తదితరాలన్నీ యుక్తధార్ యాప్ ఆధారంగానే జరగనున్నాయి. జియోస్పేషియల్ ప్లానింగ్ పోర్టల్‌కు అనుగుణంగా యుక్తధార్ పనిచేస్తుంది. ఈ క్రమంలో ఉపాధి పనులను గుర్తించిన అనంతరం వాటిని జియోట్యాగ్ ద్వారా యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. పనులకు వచ్చే కూలీల వివరాలు సైతం పొందుపరచాలి. జియోట్యాగ్ చేసిన పనుల వద్దే కూలీల ఫొటోలను తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. ఈ క్రమంలో అవకతవకలకు తావుండదు. కూలీలకు వేతనాలు కూడా త్వరగా విడుదలవుతాయి. కేంద్ర ప్రభుత్వ చర్యలతో గ్రామ పంచాయతీల్లో ప్రణాళికలు సులభతరం కానున్నట్లు డ్వామా అధికారులు చెబుతున్నారు. అక్రమాలను అరికట్టేందుకు చర్యలుప్రత్యేకంగా యుక్తధార్ యాప్:పనుల గుర్తింపు, బిల్లుల చెల్లింపులు సైతం యాప్ ద్వారానే,31 పంచాయతీల్లో యుక్తధార్ ద్వారా పనులు
పైలట్ ప్రాజెక్టు కింద జిల్లా వ్యాప్తంగా ఉన్న 31 మండలాల్లో మండలానికి ఒక పంచాయతీ చొప్పున 31 గ్రామ పంచాయతీల్లో యుక్తధార్ పోర్టల్ ద్వారా ఉపాధి హామీ పనులను చేపడుతున్నాం. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యుక్తధార్ యాప్‌నకు అనుసంధానం చేసింది. పనుల గుర్తింపు దగ్గర నుంచి బిల్లుల చెల్లింపు వరకూ అన్ని వివరాలు ఈ యాప్ ద్వారానే నడవనున్నాయి. వచ్చే నెలలో పూర్తిస్థాయిలో అన్ని పంచాయతీల్లో అమలు చేయనున్నాం.


# పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణ

**ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు**

**కడపలో మహానాడు ఏర్పాట్లపై మంత్రులు, సీనియర్ నేతలతో మంత్రి నారా లోకేష్ సమావేశం**

బద్వేలు ఉదయం ప్రతినిధి





కడపలో పండుగ వాతావరణంలో తెలుగుదేశం పార్టీ మహానాడును నిర్వహిస్తామని విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. పొలిట్ బ్యూరో సమావేశంలో మహానాడు ఏర్పాట్లపై మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి పండుగ వాతావరణంలో మహానాడును నిర్వహించడం జరుగుతోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మహానాడును నిర్వహించాం. గత ప్రభుత్వంలో మహానాడుకు అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అయినా ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు. పార్టీ ఆవిర్భావం తర్వాత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తిరుగులేని మెజార్టీ సాధించాం. వసతి, రవాణకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఈ సందర్భంగా నేతలకు దిశానిర్దేశం చేశారు. మూడు రోజుల పాటు మహానాడు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. మొదటి రోజు తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై చర్చించనున్నారు. రెండో రోజు రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై రూపొందించిన తీర్మానాలపై చర్చ జరగనుంది. మూడో రోజు బహిరంగ సభ నిర్వహించనున్నారు. పార్లమెంట్ మహానాడు, నియోజకవర్గ మహానాడు నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,
దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ తదితరులు పాల్గొన్నారు.


# హయత్ నగర్ సీఐపై హైడ్రా కమిషనర్ సీరియస్.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఆగ్రహం తెప్పించారు హయత్ నగర్ సీఐ వివాదాస్పద భూముల విషయంపై బాధితులు ఫిర్యాదు చేసినా ఎందుకు కేసు నమోదు చేయలేదని సీరియస్ అయ్యారు. పోలీసులు ఉన్నది బాధితుల కోసమే కదా, మరెందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు.
కోహెడలో తమ ప్లాట్లను కబ్జా చేశారని బాధితులు ప్రజావాణిలో భాగంగా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై సీఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రంగనాథ్ ను కలిసి వివరించారు. ఈ క్రమంలోనే ఆ వివాదాస్పద స్థలాన్ని రంగనాథ్ పరిశీలించారు.
అయితే ఆ ల్యాండ్ లో మారణాయుధాలు ఉండటం చూసి రంగనాథ్ అవాక్కయ్యారు. మరోసారి విషయం పూర్తిగా తెలుసుకొని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులపై దాడి జరిగినా, మారణాయుధాలు ల్యాండ్ లో ఉన్నా ఎందుకు కేసులు నమోదు చేయలేదని హయత్ నగర్ సీఐని ప్రశ్నించారు. వెంటనే బాధితుల ఫిర్యాదును స్వీకరించి కేసు నమోదు చేయాలని ఆదేశించారు.

# జగనన్న కాలనీలు సకల సౌకర్యాల నిలయాలు

రాయచోటి, మే 15:( ఉదయం ప్రతినిధి)



అన్నమయ్య జిల్లాలోని సంబేపల్లి మండలంలో నిర్మించిన జగనన్న కాలనీ

గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన జగనన్న కాలనీలు సకల సౌకర్యాలు నిలయాలుగా అల్లారుతున్నాయి .నిరుపేదల సొంతింటి కలను వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజం చేశారని పలువురు చర్చించుకుంటున్నారు. కొత్తఊళ్లుగా జగనన్న కాలనీలుగా మారాయి. అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి నియోజక వర్గంలో మంజూరైన పక్కా గృహాలు: 20 వేలు ఉన్నాయి. జగనన్న కాలనీ లే అవుట్స్: 93 మంజూరయ్యాయి. సంబేపల్లె మండలంలో మంజూరైన గృహాలు: 1484, లే అవుట్స్: 17,చిన్నమండెం మండలంలో మంజూరైన గృహాలు 1473, లే అవుట్స్:14సొంతింటి కలను సాకారం చేసిన జగనన్న, శ్రీకాంతన్న ల కృషిని మననం చేసుకుంటున్న సంబేపల్లె, చిన్నమండెం మండలాల ప్రజలు. మాట్లాడుకుంటున్నారు. పూరిగుడిసె లేని ఇంటిని చూడాలన్న లక్ష్యంతో నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కృషిచేయగా.. నేడు ఇళ్లను కాదు ఏకంగా కొత్త ఊళ్లను నిర్మించి వైయస్ జగన్మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పొగడ్తలతో ముంచెత్తుతున్నారుసొంత ఇల్లు ..పేదల ఆత్మ గౌరవ సూచిక. పేద, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు, అర్హత ఉన్నవారందరికీ పక్కా ఇళ్లను గత జగన్ ప్రభుత్వం అందించి నవరత్నాలు.. పేద లందరికీ ఇళ్లు పథకం తో వెలుగులు నింపింది. పేదవాడికి విద్య,వైద్యం తరువాత గూడును జగన్ కల్పించారు. గ్రామాలలో పూరిళ్లు లేకుండా చేయాలన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ స్ఫూర్తితో వైఎస్ జగన్ హయాంలో అర్హులందరికీ ఇంటి స్థలాలు,పక్కా గృహాలు మంజూరు అయ్యాయి. ఇళ్ల నిర్మాణాలు కావడంతో పల్లెలు నూతన గృహాలుతో సరికొత్త శోభను సంతరించుకున్నాయి. జగనన్న కాలనీలు ఊళ్లుగా రూపాంతరం చెందాయి. అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృషితో రాయచోటి నియోజక వర్గ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 20 వేలకు పైగా పక్కా గృహాలు, జగనన్న కాలనీ లే అవుట్స్: 93 మంజూరు అయ్యాయి. సంబేపల్లె మండలంలో మంజూరైన గృహాలు: 1484, లే అవుట్స్: 17గుణ్ణికుంట్ల చౌటపల్లె:120, నారాయణరెడ్డి పల్లె తోపు (సచివాలయం దగ్గర) : 72,నారాయణరెడ్డి పల్లె కంకర మిషన్:40, ముద్దినేనివాండ్ల పల్లె:130, ప్రకాష్ నగర్ కాలనీ దాసరి వాండ్లపల్లె: 173, గుణ్ణికుంట్ల కస్పా: 14, శెట్టిపల్లె తిమ్మక్కగారిపల్లె:24, సంబేపల్లె:93, నమాజ్ కట్ట రౌతుకుంట : 15, సీఎం కొత్తపల్లె: 120, గుట్టపల్లె దుర్గమ్మ గుడి దగ్గర:17,ఎస్ సోమవరం బావులకాడ పల్లె: 17,దుద్యాల కొండక్రింద హరిజన వాడ :20, రెడ్డివారిపల్లె మాలపల్లె:18 ఇంటి స్థలాలు మరియు పక్కా గృహాలు మంజూరు కాగా, ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయి. చిన్నమండెం మండలంలోమంజూరైన గృహాలు 1473, లే అవుట్స్:14,చిన్నమండెం కస్పాలో 3 లే ఔట్లు: 99o31o24=154,
ఫంక్షన్ హాల్:20, వైష్ణవి ఫంక్షన్ హాల్:30,కేసాపురం: 36 మరియు కేసాపురం లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద సుమారు 2 ఎకరాల భూమిని ప్లాట్స్ కు సిద్ధం, వండాడి:23, దేవగుడిపల్లె:10,బోరెడ్డిగారిపల్లె: 100 ఇంటి స్థలాలు మరియు ఇళ్ళు మంజూరు అయ్యాయి. ఇళ్ల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయి. పేదలకు పెద్ద ఎత్తున ఉచితంగా ఇళ్ల స్థలాల కేటాయింపు,ఇంటి నిర్మాణానికి సాయం, కాలనీలలో మౌలిక సదుపాయాలను కల్పించారు. ఖర్చుకు వెనకాడకుండా త్రాగునీరు, రహదారులు, విద్యుత్, డ్రైనేజీలు తదితర మౌలిక వసతులు సమకూరాయి.
పేదలకు పంపిణీ చేసిన ఒకొక్క ప్లాట్ విలువ ఏ మారుమూల గ్రామంలో నైనా రూ 1.50 లక్షల నుంచి రూ 2 లక్షల విలువ ఉంటుంది. జగన్ పాలనలో ప్రతి పేద కుటుంభం అన్ని సంక్షేమ పథకాలను అందుకుని సొంత ఇంట్లో ఉండడం వల్ల మెరుగైన జీవితం వారికి దక్కింది. దాంతోఆయా కుటుంబాల అభ్యున్నతికి బాటలు పట్టాయి. అభివృద్ధికి నిర్వచనం ..నేటి కంటే రేపు బాగుండడం అని వైఎస్ జగన్ పదే పదే చెబుతుంటారు. దానికి సాక్ష్యంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీలు సగర్వంగా తలెత్తుకుని నిలబడుతున్నాయి. గృహ నిర్మాణాల వేగవంతంపై అప్పటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అధికారులతో వరుస సమీక్షలు, ప్రత్యక్షంగా లబ్ధిదారులును కలసి ప్రోత్సహించి ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంపొందించారు. లబ్ధిదారులకు రావాల్సిన బిల్లులు,మెటీరియల్స్ లలో ఎక్కడా లంచాలకు తావులేకుండా త్వరితగతిన అందేలా చేశారు. జగనన్న,శ్రీకాంతన్న ల వల్ల మాకు ఇంటి స్థలం, సొంత ఇల్లు దక్కిందని,వారికి జీవితాంతం రుణపడి ఉంటామని సంబేపల్లె, చిన్నమండెం మండలాల లబ్ధిదారులు ఆనందంగా చెప్పుచున్నారు. ఇప్పుడు మీరు ఎక్కడ వుంటున్నారని మా చుట్టాలు ఎవరైనా అడిగితే జగనన్న కాలనీలలో ఇల్లు కట్టుకుని ఉన్నామని ధైర్యంగా చెప్పుకుంటున్నామన్నారు. ఈ రెండు మండలాలలోనే వేల ఇళ్ళు మంజూరు అయ్యాయంటే ఇక నియోజక వర్గ వ్యాప్తంగా ఎన్ని వేలు మంజూరుఅయ్యాయో అర్థమవుతుంది. పేదల ఇళ్ల నిర్మాణాలకు
సెంటు భూమి కానీ,ఒక ఇల్లు కానీ ఎక్కడా ఇవ్వకున్నా వైఎస్ఆర్ జగనన్న కాలనీలను పి ఎం ఏ వై ఎన్ టి ఆర్ నగర్ లుగా పేరు మార్చడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జగనన్న కాలనీలలోపేదల ఇంటి నిర్మాణాల కోసం చంద్రబాబు చేసిన సాయం వీసమెత్తు లేకపోయినా పేర్లను మాత్రం ఇష్టారాజ్యంగా మారుస్తున్నారు. పేర్లు మార్చినంతమాత్రానా పేదలకు ఇళ్ళు, జగనన్న కాలనీల నిర్మాణం ఎవరి హయాంలో ఇచ్చారో ప్రతి ఒక్కరికీ తెలుసునని ప్రజలు బాహాటంగా చెప్పుకుంటున్నారు.

# ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



హైదరాబాద్ జలసౌధ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కొలువుల పండుగ కార్యక్రమంలో నీటిపారుదల శాఖలో ఏఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.
ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్‌సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టుకుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌ది, అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.
ఎస్ఎల్‌బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అనర్హత వేటు పడింది.

బద్వేలు ఉదయం ప్రతినిధి



కడప మేయర్ సురేశ్ బాబు పై అనర్హత వేటు పడింది. విజిలెన్స్ విచారణ నివేదిక ఆధారంగా మేయర్ పదవి నుంచి సురేశ్ బాబును తొలగిస్తూ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి బుధవారం జీవో జారీ చేశారు. కడప నగరంలో అభివృద్ధి పనులను ఇష్టారాజ్యంగా తన కుటుంబానికి చెందిన గుత్తేదారు సంస్థ ఎంఎస్ వర్ధిని కన్స్ట్రక్షన్స్ ద్వారా చేయించినట్లు విజిలెన్స్ ఆధారాలు సేకరించింది. మేయర్ పదవిని అనుభవిస్తూ ప్రత్యక్షంగా/ పరోక్షంగా ఆయన కుటుంబసభ్యులు గుత్తేదారు పనులు చేయవచ్చా?.. చేయరాదనే విషయం మేయర్ దృష్టికి తీసుకెళ్లారా?.. మొత్తంగా వర్ధిని కంపెనీ ఎన్ని పనులు చేపట్టిందనే విషయాలు రాబట్టింది. గుత్తేదారు కంపెనీ డైరెక్టర్లుగా మేయర్ కుమారుడు అమరేశ్, భార్య జయశ్రీ ఉన్నారు. పురపాలక చట్టం నిబంధనలు అతిక్రమించినందున పదవులకు అనర్హులవుతారనే సమాచారాన్ని కమిషనర్ మనోజెడ్డి నుంచి రాతపూర్వకంగా తీసుకున్నారు. ఇదే విషయాన్ని మేయర్ కు సైతం తెలియజేస్తూ కమిషనర్ లేఖ రాశారు. మంగళవారం మున్సిపల్ శాఖ కార్యదర్శి ఎదుట హాజరై సురేష్ బాబు వివరణ ఇచ్చారు. కమిషనర్ ఇచ్చిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి విచారణ నివేదిక అందించారు. ఈ నివేదిక ఆధారంగా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి నిర్ణయం తీసుకున్నారు. మొత్తం రూ.36లక్షలు అవినీతికి పాల్పడినట్టు సురేష్ బాబుపై ఆరోపణలున్నాయి.

# కుందన్ వానిపల్లి గ్రామ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో

## ఆయా ప్రాంత రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు

## జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ముందుగా ప్రసిద్ధ ఎఫ్ పి ఓ సంఘం అధ్యక్షుడు ఏలేటి స్వామిరెడ్డి ఈ ఆర్థిక సంవత్సరం లో సంఘం సాధించిన ప్రగతి, లావాదేవీల గురించి క్లుప్తంగా వివరించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
రైతు కు లాభం చేకూర్చాలి. పంటను పండించిన తర్వాత మార్కెట్ రేటు, సౌకర్యాలు అందించే వాళ్లు కావాలని క్రిషి కల్ప ఫౌండేషన్ వారితో టైయాప్ అయ్యాం.ప్రసిద్ధ ఎఫ్ పి ఓ మరియు క్రిషి కల్ప ఫౌండేషన్ వారు చేస్తున్న పనిని ఆయా మండలాల్లో అగ్రికల్చర్, హార్టికల్చర్ అధికారులను విస్తృతంగా రైతులతో అవగాహన కల్పించాలి.ఈ మండలం లో వరి ఎక్కువ పత్తి మొక్కజొన్న ఇతర కూరగాయలు పంటలకు తక్షణమే లాభసాటి రేటు కావాలని కొన్ని ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచాయి.ఉత్పత్తిని పెంచడం కోసం కొన్ని కంపెనీలు వచ్చాయని తెలిపారు.
కంపెనీలు చాలామంది పెడుతుంటారు కానీ రైతులు వారి నుండి మనకు ఏ రకంగా బెనిఫిట్ అవుతుందని ఆలోచించాలి. రైతు కూడా పంటకు కావలసిన ధర ఎంత వస్తుంది అనే ఒక రెస్పాన్స్ బుల్ గా ఎదగాలి. దీనికోసం అవగాహన కల్పించేందుకు ముందుకు వెళు_న్నాం.
మండలంలో ప్రాసెసింగ్ యూనిట్ 5 ఎకరాలలో భూమిని సీడ్ ప్రాసెస్, స్టోరేజ్ యూనిట్ ప్రాసెసిన్ యూనిట్ ఇలా అనేక రకాల డెవలప్ చేయడానికి కేటాయించడం జరిగింది.
జిల్లాలోనే అత్యంత అభివృద్ధి చెందిన ప్రసిద్ధ ఎఫ్ బి ఓ ను మరింత అభివృద్ధి చేయడానికి సభ్యుల సంఖ్య పెంచాలని సూచించారు. ఎక్కువ మంది సభ్యులు ఉంటే ఇంకా బెటర్ గా బిజినెస్ చేయవచ్చు.
పరికరాల కావాలన్న, ఇతర ఎలాంటి అవసరాలు అయినా ప్రభుత్వం తరఫునుంచి ఇవ్వడానికి సుముఖంగానే ఉన్నాం.రైతులకు ఎంతగానో అభివృద్ధి చేస్తున్నటువంటి క్రిషి కల్ప ఫౌండేషన్ వారికి కృతజ్ఞత. ఇటు రైతులతో మాట్లాడుతూ అటు ట్రేడర్స్ ని తీసుకురావడంలో బాగా కృషి చేస్తున్నారు.ప్రసిద్ధ, ప్రహర్ష ఎఫ్ పి ఓ లే కాకుండా రైతులు విభిన్నంగా ఆలోచించడం, సేంద్రీయ పద్ధతి వ్యవసాయం, సాంకేతిక పరిజ్ఞానం నీ ఉపయోగించుకుని వ్యవసాయం చేస్తున్నారు.రైతులు నేర్చుకోవాలనే దృక్పథం ఉంటే ఏదైనా సాధ్యం అవుతుందనీ ఉన్న వనరులను ఉపయోగించుకుని రైతులు మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిషి కల్ప ఫౌండేషన్ సీఈవో సీఎం పాటిల్, డీఈవో రాధిక, డిహెచ్ఓ సువర్ణ, పలు స్టార్ట్ అప్ కంపెనీ ప్రతినిధులు, ఇతర గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఉదారత

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా పోగొట్టే లక్ష్యంతో రాష్ట ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పి 4 అనే ఓ భారీ కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా బద్వేల్ గాంధీనగర్ సురేంద్ర నగర్ లోని ప్రభుత్వ హాస్పిటల్ల లో ల్యాబ్ లో రక్త పరీక్షల కోసం అవసరమైన సామాగ్రిని చిన్న పిల్లలు గర్భిణీ స్త్రీలకు సంబంధించిన వ్యాక్సిన్లు కూలింగ్ కొరకు ఎలక్ట్రికల్ ఇన్వర్టర్ ను డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అందిచటం జరిగింది.. ఇది ఏపీలో పెట్టుబడులు, ఆర్థిక సాయానికి సంబంధించిన కార్యక్రమం అని. ఇందులో ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, విదేశీ సంపన్నులు.. పేద ప్రజలను ఆదుకోవాల్సిన అవసరం ఉందని డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి గారు అన్నారు. ఈ సందర్భంగా డిసీసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డిని హాస్పిటల్ సిబ్బంది సన్మానించారులి

# ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదపూర్వకంగా మెలగాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

ఉదయం న్యూస్ వనపర్తి



సమయపాలనా పాటిస్తూ క్రమశిక్షణ, నీతి నిజాయితితో విధులు నిర్వర్తించాలి.. జిల్లా పోలీసు సిబ్బందితో అవగాహనా నిర్వహించిన ఎస్పీబుధవారం రోజు వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ జిల్లాలో వివిధ పోలీస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... విధుల్లో ఉన్న సమయంలో క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, విధులు గర్వంగా మంచి టర్న్ అవుట్ తో అప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని వివరించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ఏదైనా పిర్యాదు వస్తే వారిని ఎక్కువసేపు వెయిట్ చేయించకుండా వారి బాధలను తెలుసుకొని వారి దగ్గర నుండి సమాచారం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ని కూడా తీసుకొని ఎస్పై లేనియెడల వారిని తక్షణమే పంపాలని తెలిజేసారు. వచ్చిన ప్రతి పిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడటం ద్వారా చిన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.
పోలీస్టేషన్కు వచ్చే పిర్యాదుల ద్వారా ఇన్ఫర్మేషన్ సిస్టం ను డెవలప్ చేసుకోవాలని తెలియజేసారు.వనపర్తి పోలీస్ మీ పోలీస్ అనే నినాదంతో ప్రతి మాటలోనూ ప్రతి పనిలోనూ ప్రతి అడుగులోను మన పోలీస్ సిబ్బంది చూపించాలని అన్నారు
అసాంఘిక , చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపైన చట్ట పరమైన మరియు శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రజలతో మరియు గ్రామ పెద్దమనుసులతో దగ్గరయ్యి గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని సేకరించాలని సూచించారు. పెట్రోలింగ్ రాత్రిపూట ఎక్కువగా చేస్తూ దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. పాత నేరస్తులను యొక్క పనులపై ఒక కంట కనిపెడుతూ ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ చేపట్టి సోమవారం.వారి తల్లిదండ్రులకు మరియు వాహన యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మనం డిసిఆర్బి డి ఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు శ్రీనివాస్ మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తడిసిన ప్రతీ గింజా కొంటామని రైతులకు భరోసా ఇవ్వండి:

## మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగడంతో వర్షానికి పంట తడిసి ముద్ద అవుతున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. రాష్ట్రంలో ఏ కొనుగోలు కేంద్రం వద్ద చూసినా తడిసిన ధాన్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు.
ఈ మేరకు ఎక్స్ లో ఆయన పోస్ట్ పెట్టారు. తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని రైతులకు భరోసా ఇవ్వాలని, కొనుగోళ్ళు వేగంగా జరిపి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
పోలీసు పహారా మధ్య, కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సమీక్షలు చేసే సీఎం రేవంత్ రెడ్డి ఇకనైనా కండ్లు తెరవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కారణంగా తడిసిన ధాన్యం ఫొటోలు, వీడియోలను జతచేసి పోస్టు చేశారు.
కొత్త ఉద్యోగులను సీఎం భయ పెడుతున్నరు.
ఉద్యోగాల్లో చేరుతున్న కొత్త ఏఈల్లో సీఎం రేవంత్ రెడ్డి ఉత్సాహాన్ని నింపకుండా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ కు నియామక పత్రాలు అందించి అది వారి ఘనతగా చెప్పుకునేందు ప్రయత్నిస్తున్నానన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ.!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఫీజురీయంబర్స్ మెంట్ బకాయిలపై అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ఏమైందని ప్రశ్నించిన బండి సంజయ్.
ప్రభుత్వ నిర్లక్ష్యంవల్ల రూ.8 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి,ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడిపోయాయి.
అధ్యాపకులకు, సిబ్బందికి జీతభత్యాలు, మెయింటెనెన్స్ ఛార్జీలు కూడా చెల్లించలేక అవస్థలు పడుతున్నా పట్టించుకోరా?ఇప్పటికే అనేక డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు మూత పడ్డాయిప్రభుత్వం రీయంబర్స్ మెంట్ బకాయిలు ఇవ్వకపోవడంతో ఫీజులు చెల్లించనిదే విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు.
విద్యార్థులకు, కాలేజీ యాజమాన్యాల మధ్య గొడవలై పోలీస్ స్టేషన్ల దాకా కేసులు వెళుతున్నా పట్టించుకోరా, ఫీజు బకాయిలన్నీ వన్ టైం సెటిల్ మెంట్ చేస్తామని ఒకసారి, 12 వాయిదాల్లో చెల్లిస్తామని మీరు మాట ఇచ్చిన సంగతి మర్చిపోయారా?ఈ విద్యా సంవత్సరం నుండే విద్యార్థులకు చెల్లించే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను ఆన్ టైంలోనే నిర్ణీత వ్యవధిలో చెల్లిస్తామని ఇచ్చిన హామీని విస్మరించారా,
పవిత్రమైన శాసనసభ సాక్షిగా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయక
పోతే ప్రజల్లో మీపై నమ్మకం సన్న గిల్లుతోందిప్రభుత్వ నిర్లక్ష్యం లక్షలాది మంది విద్యార్థులను, కాలేజీ యాజమాన్యాలను,
అందులో పనిచేస్తున్న సిబ్బందిని తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేస్తున్నాయి.డిగ్రీ కళాశాలలకు నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించక పోవడంతో కాలేజీలు నడపలేక చేతులెత్తేశాయి.ఒక్క శాతవాహన వర్సిటీ పరిధిలోనే పదుల సంఖ్యలో డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయివిద్యార్థుల భవిష్యత్తు, యాజమాన్యాల మనుగడను దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లించండి.

# త్వరలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు...!?

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాది కావస్తున్నా..అధికార వ్యవస్థపై ఇంకా పట్టుసాధించలేక పోయింది. అపార రాజకీయ, అధికార అనుభవం ఉన్న ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' కూడా ఎందుకో ఈసారి అధికార వ్యవస్థపై పట్టుసాధించలేకపోయారు. గత వైకాపా ప్రభుత్వ హయంలో అధికార వ్యవస్థ మొత్తం జగన్‌కు సాగిలపడి పనిచేయగా..నేడు మాత్రం అధికార వ్యవస్థ అధికారపార్టీకి అడుగడుగునా..అడ్డు తగులుతూ ప్రభుత్వానికి సానుకూలత రాకుండా చేస్తోంది. ముఖ్యంగా రెవిన్యూ, పోలీసు, పంచాయితీరాజ్, మున్సిపల్, గనులు, వ్యవసాయ, పౌరసరఫరాలు,దేవాదాయ,ఫైనాన్స్,బీసీ వెల్ఫేర్ తదితర శాఖల్లోని అధికారవ్యవస్థ ఈ కూటమి ప్రభుత్వాన్నితీవ్ర ఇరకాటంలో పెడుతోందనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు ఇంకా 'జగన్' పార్టీ నాయకులకు సహకరిస్తూ, కూటమి ప్రభుత్వాన్ని దెబ్బతీస్తున్నారు. ముఖ్యమంత్రి 'చంద్రబాబు'ను భ్రమల్లో ముంచెత్తుతూ..ఆయన మెప్పుకోసం ఆయనను మునగచెట్టెక్కిస్తున్నారు. దీంతో..అంతా సరిగా ఉందనే భావనలో అధికారపార్టీ పెద్దలు ఉన్నారు. అయితే..క్షేత్రస్థాయిలో పరిస్థితులు అంత సరిగా లేవనే సంగతి ఇటీవలే ముఖ్యమంత్రి గుర్తించినట్లు చెబుతున్నారు.ఏడాది క్రితం బ్రహ్మాండమైన మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికార వ్యవస్థలో భారీ మార్పులు చేస్తోందనే అభిప్రాయా లు వ్యక్తం అయ్యాయి. అయితే..ఉన్న అధికారులతోనే పనిచేయించుకోవాలని ముఖ్యమంత్రి 'చంద్రబాబు' గతంలో ఉన్న అధికారులను తొలగించకుండా కొనసాగిస్తున్నారు. దీంతో వీరు రెచ్చిపోయి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారు. అంతేనా.. అధికారపార్టీకి కాకుండా ఇంకా 'జగన్' మనుషులకే పనులు పనులు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. ఈ విమర్శలు, ఆరోపణలను పరిగణలోకి తీసుకున్న ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' త్వరలో అధికార వ్యవస్థలో భారీ మార్పులు చేయబోతున్నారు. ముఖ్యంగా ఐఏఎస్ అధికారులను భారీగా బదిలీ చేయబోతున్నారు. అయితే ఈ బదిలీలు మహానాడు తరువాత ఉంటాయని కొందరు చెబుతుండగా మరి కొందరు కూటమి వార్షికోత్సవం పూర్తయిన తరువాత ఉంటాయని చెబుతున్నారు. అయితే ఎవరెవరినీ బదిలీ చేస్తారనే దానిపై రకరకాల చర్చలు సాగుతున్నాయి. పాలనకు కీలకమైన ముఖ్యమంత్రి కార్యాలయంలో కొన్ని బదిలీలు ఉంటాయని చెబుతున్నారు. సిఎంఓలో నలుగురు అధికారులు ఉండగా ఇక్కడ ఉన్న ఇద్దరు యువ ఐఏఎస్‌లను బదిలీ చేస్తారని ప్రచారం సాగుతోంది. దీనిలో ఒకరు వైకాపాకు సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీన్ని ముఖ్యమంత్రి సీరియస్‌గా తీసుకున్నారంటున్నారు. కీలకమైన పంచాయితీరాజ్, విద్యాశాఖ, జలవనరులశాఖ, బీసీ వెల్ఫేర్,ఫైనాన్స్, మున్సిపల్, దేవాదాయ, గనులశాఖల కార్యదర్శులను బదిలీ చేస్తారంటున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కూడా భారీ మార్పులు చేస్తారనే ప్రచారం ఉంది. కొందరు యువ ఐఏఎస్‌లకు ప్రమోషన్ ఇస్తారనే చర్చా ఉంది. కీలకమైన గుంటూరు, కృష్ణా జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తారంటున్నారు. పలు జిల్లాల ఎస్పీలను మార్చనున్నారు. వీరితో పాటు కొన్నిశాఖల హెచ్ఓడీలను బదిలీ చేస్తారు.'అతిబాబు' సిఎంఓకు వస్తారట...?'చంద్రబాబునాయుడు'కు ఉన్నవీ లేనివీ చెప్పి ఆయనను మాయచేస్తోన్న ఓ ఐఏఎస్ తాను సిఎంఓకు వస్తానని ప్రచారం చేసుకుంటున్నారు. తనకు ముఖ్యమంత్రి 'చంద్రబాబునాయుడు' ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని, తనను సిఎంఓలోకి తీసుకుంటారని ఆయన అడిగిన వారికి అడగనివారికి చెబుతున్నారట. 2014–19 మధ్య 'చంద్రబాబు' ప్రభుత్వం బ్రహ్మాండంగా పనిచేస్తోందని, అన్ని శాఖల్లో వందశాతం సంతృప్తి ఉందని 'చంద్రబాబు'ను మునగచెట్టు ఎక్కించిన ఈ ఐఏఎస్ ఇప్పుడు కూడా అదే విధంగా ఆయనను మాయచేస్తున్నారట. ఆయన మాయ మాటలను నమ్ముతోన్న 'చంద్రబాబు' ఆయనకు ప్రమోషన్ ఇస్తారో..? లేదో చూడాలి. ఇటీవల కాలంలో ఆయన వల్ల కేంద్ర వర్గాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి ఇబ్బందులు ఎదురయ్యాయని, అయినా ఆయన తన తీరు మార్చుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

# 'గోవిందప్ప'తో నిజం కక్కిస్తారా...!?



మద్యం కేసులో అసలు నిందితుడైన 'గోవిందప్ప బాలాజీ' అరెస్టుతో ఈ కేసు కీలక మలుపు తిరిగింది. మాజీ ముఖ్యమంత్రి 'వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి'కి సన్నిహితుడైన 'బాలాజీ' అరెస్టు వైకాపా వర్గాల్లో ఉత్కంఠతను రేకెత్తిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే 'జగన్'కు సన్నిహితులైన వారు పరార్‌లో ఉండడం..మద్యం సొమ్ములను 'జగన్'కు చేర్చారని అభియోగాలను ఎదుర్కొంటున్న 'బాలాజీ' అరెస్టు వైకాపా అధినేతను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ మద్యం కేసులో తమకు సంబంధం లేదని, మద్యం కేసులో నిందితులంతా టిడిపి వారేనని, వైకాపా మాజీ రాజ్యసభ సభ్యుడు 'విజయసాయిరెడ్డి' 'చంద్రబాబు'తో ఒప్పందం చేసుకున్నాడని వైకాపా నాయకులు వాదిస్తున్నారు. దీనికి అనుగుణంగా తమ పత్రికలో కథనాలను వండివారుస్తున్నారు. నిన్నటి దాకా..మద్యం కేసులో కీలకమైన 'కసిరెడ్డి', 'వాసుదేవరెడ్డి'లను వెనకేసుకొచ్చిన వైకాపా అధినేత ఇప్పుడు వాళ్లు తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే అనుమానం రావడంతో వాళ్లు తన వాళ్లు కాదని, వాళ్లంతా 'టిడిపి'కి చెందిన వారని ఎదురుదాడికి దిగారు. ఇప్పుడు 'గోవిందప్ప' విషయంలోనూ అదే విధంగా వ్యవహరిస్తున్నారు. 'గోవిందప్ప'కు 'భారతీ సిమెంట్'కు సంబంధం లేదని, ఆయన 'వికాట్ గ్రూప్'కు చెందిన వ్యక్తి అని వాదిస్తోంది. అయితే.. 'వికాట్ గ్రూప్'కు చెందిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేస్తే 'వైకాపా' ఎందుకు ఉలిక్కిపడుతుంది.
'జగన్', 'భారతి'లతో 'గోవిందప్ప'కు సంబంధం లేకపోతే..మద్యం నిధులను ఆయన వారికి చేర్చకపోతే..విచారణకు సహకరించవచ్చు కదా...? పారిపోవాల్సిన అవసరం ఏముంది..? ఇప్పుడు 'గోవిందప్ప'తో సిఐడి ఎక్కడ నిజం కక్కిస్తుందో అన్న భయం 'జగన్' బృందంలో ఉంది.
'గోవిందప్ప' సొమ్ములను ఎవరికి చేర్చాడో..ఆధారాలతో చెబితే..ఇక కేసులో అసలు నిందితులు బయటకు రాకతప్పదు. ఇన్నాళ్లూ అనుకున్నదే నిజమైతే 'జగన్ దంపతుల' అరెస్టు తప్పదు. మద్యం కుంభకోణంలో మనీ ట్రైల్ పై 'గోవిందప్ప'తో సిఐడీ నిజాలు కక్కిస్తే..ఇక కేసు ఒక కొలిక్కి వచ్చినట్లే.

# శ్రీశైలంలో పారిశుద్ధ్య కార్యక్రమం




ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం

స్వచ్ఛ ఆంధ్ర సేవా కార్యక్రమములో భాగంగా గురువారం రోజు (15.05.2025) క్షేత్ర పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.ప్రతీ గురువారము క్షేత్రపరిధిలో ఈ విస్తృత పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంది.ఈ రోజు జరిగిన స్వచ్ఛాంధ్ర సేవాకార్యక్రమములో క్షేత్రంలోని పలు ప్రదేశాలలో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయడం జరిగింది.క్షేత్రంలోని పలు ప్రధాన రహదారులు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల ఈ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించబడింది.కాగా పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్షేత్రాన్ని 6 జోన్లుగా, 11 సెక్టార్లుగా, 66 ప్రదేశాలుగా విభజించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ప్రతీ జోనుకు కూడా దేవస్థానం యూనిట్ అధికారులను, పర్యవేక్షకులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది. అదేవిధంగా ఆయా జోన్లలో పలువురు సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపు అన్ని విభాగాల సిబ్బంది కూడా ఈ ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.ఈ రోజు జరిగిన పారిశుద్ధ్య కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



# తిరుపతి నుంచే మొదలు..!

ఆంధ్రప్రదేశ్: సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తున్న ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పశువులకు గోధార్‌తో అనుసంధానం చేసే ఆలోచన చేస్తోంది. ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో పశువులకు గోధార్ తేవాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు పశుసంవర్ధక శాఖ అధికారులకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టుగా తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. బుధవారం విజయవాడలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్‌కు చంద్రబాబు హాజరు అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాలనలో సాంకేతికత వినియోగానికి పెద్దపీట వేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని పదే పదే అధికారులకు సూచిస్తున్నారు. పౌర సేవల దగ్గర నుంచి, ప్రజా సమస్యల పరిష్కారం వరకూ ప్రతి అంశానికి సాంకేతికతను జోడించి వేగంగా చర్యలు తీసుకునేలా పనిచేయాలని చంద్రబాబు అధికారులకు ఆదేశిస్తూ ఉంటారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పేరిట.. పౌర సేవలను మొబైల్ ఫోన్ ద్వారా అందిస్తున్న ఏపీ ప్రభుత్వం.. ఇప్పుడు మరో సరికొత్త ప్రయోగానికి సిద్ధమైంది. ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖలో కీలక మార్పులకు ప్రణాళికలు రచిస్తోంది. పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో విజయవాడలో టెక్ ఏఐ కాంక్లేవ్ నిర్వహించారు. ఈ కాంక్లేవ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగానే ఏపీ పశుసంవర్ధక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రజలకు ఆధార్ కార్డు అందిస్తున్న తరహాలోనే పశువులను కూడా గోధార్‌తో అనుసంధానం చేసే ఆలోచన చేయాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా నుంచి మొదలుపెట్టాలని సూచించారు. ఈ నేపథ్యంలో త్వరలోనే పశువులను గోధార్‌తో అనుసంధానం చేసే ఆలోచనను ఏపీ ప్రభుత్వం చేస్తోంది. మరోవైపు మన దేశంలో ప్రతి పౌరుడికి కేంద్ర ప్రభుత్వం ఆధార్ కార్డు అందిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ ప్రయోజనాలు అందుకునేందుకు ఆధార్ కార్డు తప్పనిసరి. ఇక ఆధార్ కార్డులాగే భూములకు భూధార్ కార్డులు మంజూరు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఇప్పటికే ఈ పని మొదలుపెట్టారు. ఇప్పుడు పశువుల కోసం గోధార్ తేవాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన చేయడం విశేషం. మరోవైపు ఏఐ కాంక్లేవ్‌లో మాట్లాడిన చంద్రబాబు.. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వామ్యంతో పనులు చేసే పరిస్థితి ప్రస్తుతం ఉందన్నారు. గతంలో రాష్ట్రంలో గుంతలు పడిన రోడ్లు కనిపించేవని.. కానీ ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఆ రోడ్లను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో జాతీయ రహదారులను కూడా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. రాష్ట్రంలోని రైతుల ఆదాయాలను రెట్టింపు చేసేందుకు ఏపీ ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం టెక్నాలజీ అందరికీ అందుబాటులోకి వచ్చిందన్న చంద్రబాబు.. అందరూ దీనిని ఉపయోగించుకోవాలని సూచించారు.

# మెట్రో రైలు ప్రాజెక్టులకు గుడ్‌న్యూస్..



ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్‌లో మెట్రో రైలు ప్రాజెక్టులకు సంబంధించి కీలక ముందడుగుపడింది. ఈ ప్రాజెక్టులకు రుణాలను సేకరించే పనిలో ఉంది.. ఈ మేరకు మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి పలు విదేశీ బ్యాంకు ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఆ తర్వాత సమావేశంలో మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం రుణం గురించి చర్చించారు. త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో విదేశీ బ్యాంకుల ప్రతినిధులు చర్చిస్తారని సమాచారం. తక్కువవడ్డీకే రుణం కోసం ఇచ్చే బ్యాంకులతో సంప్రదింపులు చేశామని ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో మెట్రో రైలు ప్రాజెక్టులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో తొలి దశలో 46 కిలోమీటర్ల మేర మూడు కారిడార్లు నిర్మిస్తారు. విజయవాడలో రెండు దశల్లో మెట్రో రైలు ప్రాజెక్టును చేపట్టనున్నారు. మొదటి దశలో రెండు కారిడార్లు, రెండో దశలో మరో కారిడార్ నిర్మాణం చేస్తారు. ఈ ప్రాజెక్టుల డీపీఆర్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో మొదటి కారిడార్ విశాఖ స్టీల్ ప్లాంట్ నుండి కొమ్మాది వరకు 34 కిలోమీటర్లు ఉంటుంది. రెండవ కారిడార్ గురుద్వార నుంచి పాత పోస్టాఫీస్ వరకు 5 కిలోమీటర్లు ఉంటుంది. మూడవ కారిడార్ తాడిచెట్లపాలెం నుండి చినవాల్తేర్ వరకు 6 కిలోమీటర్లు ఉంటుంది. రెండో దశలో కొమ్మాది నుండి భోగాపురం వరకు 30 కిలోమీటర్ల మేర మరో కారిడార్ నిర్మిస్తారు.

విజయవాడలో మొదటి దశలో రెండు కారిడార్లు ఉంటాయి. కారిడార్ 1ఏ గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు ఉంటుంది. కారిడార్ 1బీ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. రెండో దశలో కారిడార్ 3 పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి అమరావతి వరకు నిర్మిస్తారు. మొదటి దశలో 38.4 కిలోమీటర్ల మేర కారిడార్లను నిర్మించాలని డీపీఆర్లో ప్రతిపాదించారు. రెండో దశలో 27.5 కిలోమీటర్ల మేర మూడో కారిడార్‌ను నిర్మించాలని నిర్ణయించారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టుల తొలిదశ డీపీఆర్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల మొదటి దశకు సంబంధించిన పూర్తి వివరాల నివేదికకు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. త్వరలోనే ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కే అవకాశం ఉంది.. ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుంది అంటున్నారు.

# వైఎస్ జగన్ ఇలాఖాలో వైసీపీకి షాక్...



ఆంధ్రప్రదేశ్: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అవినీతి ఆరోపణలు వచ్చిన కడప మేయర్ సురేష్ బాబును ఆ పదవి నుంచి తొలగించింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కడప మేయర్ సురేష్ బాబు మీద అనర్హత వేటు వేస్తూ.. ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మరోవైపు కడప మేయర్ సురేష్ బాబు, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి మధ్య గత కొంతకాలంగా వాగ్వాదాలు జరుగుతున్న సంగతి తెలిసిందే.

ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం కడపలో వైసీపీకి గట్టి దెబ్బ తగిలింది. కడప మేయర్ సురేష్‌బాబుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనర్హత వేటు వేసింది. కడప మేయర్ పదవి నుంచి సురేష్ బాబును ఏపీ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి తాజాగా ఆదేశాలు జారీ చేశారు. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కడప మేయర్ పదవి నుంచి సురేష్ బాబును తొలగిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

కడప మేయర్‌గా పనిచేస్తూ సురేష్ బాబు.. కడపలోని అభివృద్ధి పనుల కాంట్రాక్టులను తన కుటుంబానికి చెందిన సంస్థకు అప్పగించారని ఆరోపణలు వచ్చాయి. ఈ ఆరోపణలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించగా.. విజిలెన్స్ నివేదిక ఆధారంగా సురేష్ బాబును కడప మేయర్ పదవి నుంచి తొలగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ చట్టం నిబంధనలు అతిక్రమించిన నేపథ్యంలో కడప మేయర్ మీద అనర్హత వేటు వేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కడపలో మేయర్ వర్సెస్ కడప రెడ్డమ్మ.. మరోసారి కుర్చీ ఫైట్

మరోవైపు కడప అభివృద్ధి పనులను తన కుటుంబానికి చెందిన ఎంఎస్ వర్ధిని కన్‌స్ట్రక్షన్స్‌కు అప్పగించినట్లు సురేష్ బాబు మీద ఆరోపణలు వచ్చాయి. రూ. 36 లక్షల అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఇక ఎంఎస్ వర్ధిని కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ డైరెక్టర్లుగా సురేష్ బాబు కుమారుడు అమరేష్, భార్య జయశ్రీ వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో మేయర్ పదవిలో ఉంటూ తన కుటుంబసభ్యులకు కాంట్రాక్టు పనులు అప్పగించారంటూ సురేష్ బాబుపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించగా.. విజిలెన్స్ దర్యాప్తులో పలు ఆధారాలు సేకరించారు. ఇదే సమయంలో సురేష్ బాబును సైతం మంగళవారం మున్సిపల్ శాఖ అధికారులు విచారించారు. మంగళవారం మున్సిపల్‌శాఖ కార్యదర్శి ఎదుట సురేష్‌బాబు తన వివరణ తెలియజేశారు. అయితే బుధవారం విజిలెన్స్ కమిషనర్ నివేదిక ఆధారంగా ఏపీ పురపాలకశాఖ



ముఖ్య కార్యదర్శి కడప మేయర్ మీద అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

మరోవైపు కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డితో విభేదాల కారణంగా కడప మేయర్ సురేష్ బాబు గత కొన్ని నెలలుగా వార్తల్లో నిలుస్తూ వచ్చారు. ఓ సారి కడప మేయర్ ఇంటి వద్ద చెత్త వేయటంతో సురేష్ బాబు అప్పట్లో వార్తల్లో నిలిచారు. కడప నగరపాలక సంస్థ సమావేశాలు జరిగే సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు మధ్య వాగ్వాదం జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి.

## బెజవాడ దుర్గమ్మకు
# తెలంగాణ భక్తుడి అరుదైన కానుక..

విజయవాడ: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మకు అరుదైన కానుక అందింది. తెలంగాణకు చెందిన భక్తుడు బెజవాడ కనకదుర్గమ్మకు అరుదైన కానుక అందించారు. తెలంగాణలోని సిరిసిల్ల జిల్లాకు చెందిన నల్ల విజయ్ కుమార్.. అగ్గిపెట్టెలో పట్టేంత చీరను కనకదుర్గమ్మకు సమర్పించారు. ఐదున్నర మీటర్ల పొడవు, 40 ఇంచుల వెడల్పుతో.. వంద గ్రాముల బరువు ఉండే ఈ చీరను అగ్గిపెట్టెలో పట్టేలా రూపొందించారు. బుధవారం ఉదయం కనకదుర్గమ్మ ఆలయానికి కుటుంబసభ్యులతో కలిసి చేరుకున్న నల్ల విజయ్ కుమార్.. ఈ చీరను అమ్మవారికి సమర్పించారు. కనకదుర్గమ్మ ఆలయ అధికారుల సమక్షంలో ఈ కానుకను నల్ల విజయ్ కుమార్ అందజేశారు. సిరిసిల్లకు చెందిన చేనేత కళాకారుడు నల్ల విజయ్ కుమార్ అగ్గిపెట్టెలో పట్టే



చీరలను నేయడం ఇదే తొలిసారి కాదు. నల్ల విజయ్ కుమార్ తండ్రి.. నల్ల పరంధాములు కూడా చేనేత కళాకారులే. నల్ల పరంధాములు గతంలో అగ్గిపెట్టెలో పట్టే పట్టుచీరను తయారు చేసి సిరిసిల్ల ఖ్యాతిని ప్రపంచానికి చాటారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ విజయ్ కుమార్ కూడా అగ్గిపెట్టెలో పట్టే చీరలను తయారు చేస్తున్నారు. నల్ల విజయ్ కుమార్ ఇలా అగ్గిపెట్టెలో పట్టే చీరలను తయారు చేసి తిరుమల శ్రీవారికి, వేములవాడ రాజన్నకు అందించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే అగ్గిపెట్టెలో పట్టేలా పట్టు శాలువాను కూడా తయారు చేసి కొండగట్టు అంజన్న స్వామికి సమర్పించారు. వెండి కొంగు చీర, బంగారు చీరలను కూడా గతంలో ఆయన తయారు చేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా నల్ల విజయ్ కుమార్ పురస్కారం కూడా అందుకున్నారు.

ఐదున్నర మీటర్ల పొడవు, 46 ఇంచుల వెడల్పుతో ఈ సుగంధ ద్రవ్యాలు వెదజల్లే చీరను నల్ల విజయ్ కుమార్ రూపొందించారు. ఈ చీర బరువు 400 గ్రాములు. నాలుగు రోజుల పాటు శ్రమించి, 12 వేల రూపాయలు ఖర్చు చేసి చీరను తయారు చేశారు. అలాగే ఒక వ్యాపారవేత్త కూతురి వివాహం కోసం బంగారు చీరను కూడా తయారు చేశారు. గతంలో మూడు కొంగుల చీర, ఉంగరంలో పట్టే చీర, దబ్బనంలో దూరే చీర, కుట్టు లేని లాల్చి, పైజామా, జాతీయ జెండాలను కూడా మగ్గంపై రూపొందించి నల్ల విజయ్ కుమార్ ప్రశంసలు అందుకున్నారు. తన చేనేత కళా నైపుణ్యంతో ఇలాంటి అద్భుతాలు సృష్టిస్తున్న నల్ల విజయ్ కుమార్.. సిరిసిల్ల చేనేత కార్మికుల ప్రతిభను ప్రపంచానికి తెలియజేస్తున్నారు.

# టర్కీ నుంచి వీడియో విడుదల చేసిన కేఏ పాల్..



ఆంధ్రప్రదేశ్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఇండియా-పాకిస్థాన్ మధ్య శాంతి నెలకొల్పేందుకు టర్కీ వెళ్తానని చెప్పడమే కాక.. వెళ్లి చూపించారు. అక్కడ మహదీ ఛైర్మన్‌తో కలిసి పాకిస్థాన్‌కు టర్కీ క్షిపణులు అమ్మడం నిజమేనని, భారతీయులు టర్కీని బహిష్కరిస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలు ఆయుధాలు అమ్మకూడదని, యుద్ధాల వల్ల లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక అమెరికా తీరుపై కూడా తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆ వివరాలు..

ఇండియా-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తొలగిస్తానంటూ.. యుద్ధం ఆపేస్తానంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్.. మీడియా ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. పైగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చల కోసం పాకిస్థాన్ వెళ్లేందుకు కూడా సిద్ధమన్నారు పాల్. అంతటితో ఆగక.. ఆదివారం రోజు తన టీమ్‌తో కలిసి టర్కీకి శాంతి శిఖర సభలో పాల్గొనడానికి వెళుతున్నానంటూ ముంబై ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. సిబ్బంది ఆయన్ను అడ్డుకోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు, విమానాశ్రయ సిబ్బందికి ఫిర్యాదు కూడా చేశారు. ఆ సంగతి పక్కకు పెడితే.. టర్కీ వెళ్తానన్న కేఏ పాల్.. అన్నంత పని చేశారు. తాజాగా టర్కీ నుంచి వీడియో విడుదల చేశారు.

టర్కీ వెళ్లిన కేఏ పాల్.. అక్కడ ఓ వ్యక్తితో కలిసి వీడియోను రిలీజ్ చేశారు. అతడు మహదీ ఛైర్మన్ అని తన పోస్టులో పేర్కొన్నారు. ఈ వీడియోలో కేఏ పాల్ మాట్లాడుతూ..పాకిస్థాన్‌కు టర్కీ మిస్సైల్స్ అమ్మింది నిజమే అన్నారు. భారతీయులంతా టర్కీని బహిష్కరిస్తున్నారని తెలిపాడు. అయితే అమెరికా పాకిస్థాన్‌కు మిస్సైల్స్ అమ్మలేదా అని కేఏ పాల్ ఈ సందర్భంగా ప్రశ్నించారు. ట్రంప్ మిస్సైల్స్ అమ్మడానికే సౌదీ అరేబియా వెళ్లాడని చెప్పుకొచ్చారు. ప్రపంచానికి ఆయుధాలు విక్రయించే అమెరికా.. పాకిస్థాన్-ఇండియా మధ్య శాంతి నెలకొల్పడం వరకు బాగానే ఉంది.. మరి మిగతా దేశాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.

కేఏ పాల్ మాట్లాడుతూ.. మిడిల్ ఈస్ట్‌లో జరిగిన యుద్ధాల వల్ల లక్షల మంది పౌరులు ప్రాణాలు కోల్పాయరన్నారు. మిలియన్ల డాలర్లు వృథాగా ఖర్చు చేశారని ఆరోపించారు. ఒకవేళ అణుయుద్ధం గనక వస్తే లక్షల కోట్ల మంది చనిపోతారన్నారు. అందుకే రష్యా ఉక్రెయిన్ యుద్ధం సమయంలో తాను అక్కడ ఉంటానని చెప్పానని తెలిపారు. అంతేకాక ఎక్కడ యుద్ధం జరిగితే తాను అక్కడ ఉంటానని కేఏ పాల్ చెప్పుకొచ్చారు. మిస్సైల్స్ ఆపడానికే తాను టర్కీ వెళ్లినట్టు కేఏ పాల్ చెప్పుకొచ్చారు. ప్రపంచ దేశాలు యుద్ధాలు ఆపాలని.. యుద్ధ సామాగ్రిని అమ్మకూడదన్నారు. కోట్ల మంది ప్రజలు తిండి లేక ఏడుస్తుంటే.. యుద్ధానికి ఇన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. ఇప్పుడు కావాల్సింది యుద్ధాలు సృష్టించే వాళ్లు కారు.. యుద్ధాలు ఆపే నాయకత్వం కావాలన్నారు కేఏ పాల్.

కేఏ పాల్ తన టీమ్‌తో కలిసి టర్కీకి శాంతి శిఖర సభలో పాల్గొనడానికి వెళ్లే సమయంలో ముంబై ఎయిర్‌లైన్స్ సిబ్బంది వారిని ప్రయాణానికి అనుమతించకుండా అడ్డుకున్నారు. దీంతో కేఏ పాల్ వారితో గొడవపడిన సంగతి తెలిసిందే. తన దగ్గర పాస్‌పోర్ట్, వీసా, విమాన టికెట్లు ఉన్నాయని.. తన కుమారుడు జాన్ పాల్, జ్యోతి, మమతా రెడ్డితో కలిసి టర్కీలోని ఇస్తాంబుల్ వెళుతున్నట్లు చెప్పారు. గత వారం కూడా తాను టర్కీలో ఉన్నానని.. అలాంటప్పుడు తనను ఎందుకు ఆపుతున్నారని కేఏ పాల్ సిబ్బందిని ప్రశ్నించారు. తనను అడ్డుకునే హక్కు వారికి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు.

# ఎమ్మెల్సీ పదవికి మహిళా నేత రాజీనామా..



ఆంధ్రప్రదేశ్: ఆంధ్రప్రదేశ్ శాసనమండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ ఎమ్మెల్సీ పదవికి, వైఎస్సార్సీపీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. టీడీపీ, జనసేనలలో చేరుతారని ఊహాగానాలు రాగా, ఆమె బీజేపీలో చేరారు. విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో పురందేశ్వరి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ ముస్లిం మహిళలకు భరోసా ఇచ్చారని, అందుకే బీజేపీలో చేరానని జకియా ఖానమ్ తెలిపారు. ఆమె రాకతో పార్టీకి మరింత బలం చేకూరుతుందని పురందేశ్వరి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండడలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ ఎమ్మెల్సీ పదవికి, వైఎస్సార్సీపీకి రాజీనామా చేశారు. ఆమె టీడీపీ, జనసేన పార్టీల్లో చేరతారని ప్రచారం జరిగింది.. కానీ ఆమె మాత్రం ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. కూటమిలో మరో పార్టీకి జై కొట్టారు. తన పదవికి రాజీనామా చేసిన వెంటనే నేరుగా విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాని వెళ్లారు. అక్కడ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కాషాయ కండువా కప్పి ఆమెను పార్టీలోకి ఆహ్వానించారు. జకియా ఖానమ్ బీజేపీలో చేరడం పార్టీకి ఎంతో ఆనందంగా ఉందన్నారు పురందేశ్వరి. ప్రధాని మోదీ అందరికీ సమాన హక్కులు కల్పిస్తున్నారని, ముస్లిం మహిళలకు భరోసా ఇచ్చిన ఏకైక ప్రధాని ఆయనేనని జకియా ఖానమ్ అన్నారు. ముస్లిం మైనారిటీల నుంచి మంచి సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతోనే తాను బీజేపీలో చేరినట్లు ఆమె తెలిపారు. మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉంటుందని.. జకియా ఖానం కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నారన్నారు. జకియా ఖానమ్‌ను బీజేపీలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నామని..కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యమన్నారు.. ఆ దిశగానే బీజేపీ దేశానికి మంచి పాలన అందిస్తోందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, నమ్మకం దీనితో మరోసారి రుజువైందన్నారు పురందేశ్వరి. బీజేపీ నినాదం "సబ్ కే సాత్.. సబ్ కా వికాస్" అంటే అందరితో కలిసి, అందరి అభివృద్ధి కోసం పాటుపడటమన్నారు. పార్టీలో కుల, మతాలకు తావు లేదని.. ఇది బీజేపీ ముఖ్య సిద్ధాంతమన్నారు. పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారత్ గట్టిగా బుద్ధి చెబుతుందన్నారు పురందేశ్వరి. ప్రధాని నరేంద్ర మోడీ గట్టి నిర్ణయాలు తీసుకుంటున్నారని.. 2014కు ముందు పరిస్థితులు వేరుగా ఉండేవని, కానీ ఆ తర్వాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు భయపడుతున్నారన్నారు. భారత సైన్యం ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేయడం అద్భుతమని.. "మన యుద్ధం ఉగ్రవాదులపై" అనే సందేశాన్ని ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తోందని.. అందుకే యుద్ధం పాకిస్తాన్ పౌరుల మీద కాకుండా ఉగ్రవాదులపై జరిగిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ బలమైన, సత్తా ఉన్న నాయకుడని.. అటువంటి నాయకత్వాన్ని బీజేపీ ఈరోజు దేశానికి అందించిందన్నారు. బీజేపీలో చేరిన జకియా ఖానమ్‌ది అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం.. 2021లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. అయితే కొంతకాలంగా వైఎస్సార్సీపీకి దూరంగా ఉంటు న్నారు. ఈ క్రమంలో కొద్ది నెలల క్రితం మంత్రి లోకేష్‌ను కలిశారు.. అప్పుడే టీడీపీలోచేరతారని ప్రచారం జరిగింది. ఇంతలో తిరుమల శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖ విషయంలో జకియా ఖానమ్‌పై ఆరోపణలు రాగా.. ఆ వెంటనే తిరుమలలో కేసు నమోదైంది. దీంతో ఆమె కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్నారు.. ఇవాళ ఉన్నట్టుండి ఎమ్మెల్సీ పదవికి, వైఎస్సార్సీపీకి రాజీనామా చేశారు.. వెంటనే బీజేపీలో చేరిపోయారు.

# నా కళ్ళకు గంతలు కట్టి ఇంటికి తీసుకురమ్మన్నారంట..

ఆంధ్రప్రదేశ్: డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సంచలన ఆరోపణలు చేశారు. 2021లో తన అరెస్ట్‌ను గుర్తు చేసుకుంటూ, తన పుట్టినరోజునే టార్గెట్ చేశారని ఆరోపించారు. తనను ఉగ్రవాదిలా తీసుకెళ్లారని, కళ్లకు గంతలు కట్టి జగన్ ఇంటికి తీసుకుపోవాలని చూశారని సంచలన విషయాలు వెల్లడించారు. అంతేకాదు, మే 14ను ప్రతీకార దినోత్సవంగా ప్రకటించి, ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అసలేం జరిగిందో తెలుసుకోవాలంటే కథనం చూడాల్సిందే!

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. 2021 మే 14న జరిగిన తన అరెస్ట్ గురించి ప్రస్తావిస్తూ.. ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి సీఐడీ కార్యాలయానికి తీసుకొచ్చే సమయంలో జరిగిన పరిణామాలను రఘురామ వివరించారు. ఆ సమయంలో ఏం జరిగిందో చెప్పారు. ఆ రోజు తన ఇంటికి సీఐడీ అధికారులు వచ్చి బలవంతంగా అరెస్ట్ చేసి తీసుకెళ్లినట్లు వివరించారు. హైదరాబాద్ నుంచి బయల్దేరిన తర్వాత జరిగిన పరిణామాలను రఘురామ వివరించారు.

'2021 మే 14న నా పుట్టిన రోజు.. నా పుట్టినరోజు లావిష్‌గా ఉంటాయని జగన్‌మోహన్ రెడ్డికి తెలుసు. నన్ను అరెస్ట్ చేసే పదిరోజుల ముందు కరోనా వచ్చింది.. బర్త్ డేకు రెండు రోజుల ముందు నెగిటివ్ వచ్చింది.. అప్పుడు బర్త్ డే పార్టీ చేసుకోవాలనుకున్నాను. అయితే నన్ను పుట్టిన రోజు నాడు అరెస్ట్ చేస్తేనే కిక్కు అని జగన్ భావించారు. నన్ను ఉగ్రవాదిని అరెస్ట్ చేసినట్లుగా తీసుకెళ్లారు.. విజయ్ పాల్ నా ఫోన్‌ను లాగేసుకున్నారు.. ఆ ఫోన్ తానే తీసుకెళ్లి ఆయనకు ఇచ్చినట్లుగా రిపోర్ట్ రాసుకొచ్చారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వారధి దగ్గరకు వెళ్లగానే ఐదు నిమిషాల పాటూ ఫోన్ మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి ఇంటికి తీసుకెళ్లాలా.. డైరెక్ట్‌గా సీఐడీ ఆఫీస్‌కు తీసుకెళ్లాలా అని సందిగ్ధంలో ఉన్నారు. ఆ తర్వాత సీఐడీ ఆఫీసుకు తీసుకెళ్లారు. నాకు తర్వాత తెలిసింది ఏంటంటే.. నా కళ్లకు గంతలు కట్టి జగన్‌మోహన్ రెడ్డి తన ఇంటికి తీసుకురమ్మన్నారని.. నా వెనుక సీఆర్‌పీఎఫ్ వాళ్లు ఉన్నారు.. వాళ్లు వెనక ఫాలో అయితే తెలిసిపోతుందని సీఐడీ ఆఫీస్‌కు తీసుకెళ్లారు' అంటూ వివరించారు. అక్కడ తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని.. ఆ తర్వాత ఏం జరిగిందో ప్రజలందరికి తెలుసన్నారు.

అయితే రఘురామ తన పుట్టినరోజు (మే 14)ను ప్రతీకార దినోత్సవంగా నిర్వహించినట్లు ప్రకటించారు. 'గతేడాది మే 13న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. చాలా చోట్ల 14వ తేదీ తెల్లవారుజాము వరకు ప్రజలు పోలింగ్ కేంద్రాల్లో ఓపిగ్గా నిరీక్షించి మరీ వైఎస్సార్‌సీపీకి ఓటుతో గుణపాఠం చెప్పారు. 2021లో తన పుట్టిన రోజైన మే 14న గత ప్రభుత్వం రాజ ద్రోహం కేసు పెట్టి తీసుకెళ్లి ఏం చేసిందో అందరికీ తెలుసు. అదే వారి పతనానికి బాటలు వేసింది. ఆ ఘటన తరువాతే రచ్చబండ కార్యక్రమంతో నాటి పాలకుల



వైఫల్యాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేశా. గత ప్రభుత్వంతో విసిగిపోయిన ప్రజలు కూడా సమయం వచ్చే వరకు ఎదురుచూసి.. గతేడాది ఇదే రోజు తెల్లారే వరకు తమ ప్రతీకారం తీర్చుకున్నారు. అందుకే ఈ రోజును ప్రతీకార దినోత్సవంగా నిర్వహిస్తున్నాం. కాళ్ల మండలం పెదఅమిరంలో నిర్వహించే ఈ వేడుకలో వీలైనంత వరకు ప్రజలంతా పాల్గొనాలని' కోరారు. ఈమేరకు ఉండిలో ప్రతికా దినోత్సవాన్ని నిర్వహించారు ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ.

# కాంట్రాక్ట్ లెక్చరర్స్ తొలగింపు..?

**తెలంగాణ:** విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్ లెక్చరర్ల కొనసాగింపుపై నిర్ణయం ఆయా విశ్వవిద్యాలయాలకే ప్రభుత్వం వదిలేసింది. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యాశాఖ పేర్కొంది. అయితే.. ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని లేదా కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తుది నిర్ణయాన్ని విశ్వవిద్యాలయాలకు అప్పగించడం చర్చనీయాంశంగా మారింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగిస్తారా లేదా తొలగిస్తారా అనే అంశం ఇప్పుడు విశ్వవిద్యాలయాల పరిధిలోకి వెళ్లిపోయింది. ఈ విషయంలో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఈసీ) సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని విద్యాశాఖ సూచించినట్లు సమాచారం. ఈసీ తీసుకునే నిర్ణయానికి అనుగుణంగా ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని సంకేతాలు పంపినట్లు తెలుస్తోంది. అయితే.. ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని, లేదా కనీసం టైమ్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలు




చేస్తుండటంతో.. ప్రభుత్వం ఈ అంశాన్ని విశ్వవిద్యాలయాలకు వదిలివేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగించడం లేదా వారిని తొలగించి రెగ్యులర్ సిబ్బందిని నియమించడం అనేది పూర్తిగా ప్రభుత్వ విధాన నిర్ణయానికి సంబంధించిన విషయం. అయితే విద్యాశాఖ ఈ విషయంలో విశ్వవిద్యాలయాల నిర్ణయానికి వదిలివేయడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ప్రస్తుతం ఉన్న కాంట్రాక్టు లెక్చరర్లు చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. ఇప్పుడు హఠాత్తుగా వారిని తొలగిస్తే ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు వచ్చే ప్రమాదం ఉంది. అందుకే ఈ విషయంపై విధానపరమైన నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ విద్యాశాఖ మాత్రం కాంట్రాక్టు లెక్చరర్ల అంశంపై ఈసీలో చర్చించి ప్రతిపాదనలు పంపాలని విశ్వవిద్యాలయాలకు సూచించింది. దీనివల్ల ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎందుకంటే విశ్వవిద్యాలయాలు కాంట్రాక్టు లెక్చరర్లను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నా.. సమస్య పరిష్కారం కాదని, ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని కాంట్రాక్టు లెక్చరర్లు చెబుతున్నారు.

విద్యాశాఖలో అవగాహన లేని కొందరు అధికారుల కారణంగా అనవసర సమస్యలు వస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే ముందు.. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లడంలో అధికారులు విఫల మయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

విశ్వవిద్యాలయాల్లో దాదాపు 1500 మంది కాంట్రాక్టు.. అవుట్ సోర్సింగ్ టీచింగ్ సిబ్బంది పనిచేస్తున్నారు. అయితే అధికారులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లకుండా.. ఖాళీలన్నింటినీ భర్తీ చేయవచ్చని వివరించినట్లు తెలుస్తోంది. దీనితో ఆయన వెంటనే ఖాళీల భర్తీకి ఆమోదం తెలిపారు. ఆ తరువాతే కాంట్రాక్టు లెక్చరర్లు తమను క్రమబద్ధీకరించాలని.. లేకపోతే టైమ్ స్కేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళనలకు దిగారు.

## 4 ఎకరాలపైబడిన వారికి రైతుభరోసా నిధులు..

**తెలంగాణ:** తెలంగాణలోని రేవంత్ సర్కార్ రైతులకు శుభవార్త చెప్పింది. అన్నదాతలు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తోన్న రైతు భరోసాకు సంబంధించి రేవంత్ సర్కార్ కీలక ప్రకటన చేసింది. నాలుగెకరాలు, ఆపై భూమి ఉన్న రైతులకు ఇంకా రైతు భరోసా అందలేదు. నిధులు ఎప్పుడు విడుదలవుతాయో తెలియక.. అన్నదాతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రేవంత్ సర్కార్ వారికి శుభవార్త చెప్పింది. రబీ సీజన్‌కు సంబంధించి నాలుగు నుంచి 10 ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు మే చివరి వారంలోగా రైతు భరోసా నిధులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందుకు అవసరమైన నిధులను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖను ఆదేశించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వచ్చేవారంలో రైతు భరోసాపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. అనంతరం రైతు భరోసా చెల్లింపుల ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రబీ సీజన్‌కు సంబంధించి రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు



చేసింది. మొదటి దశలో భాగంగా రైతుల అకౌంట్లలోకి నిధులను జమ చేశారు. రెండో దశలో ఫిబ్రవరి 5న, మూడో దశలో ఫిబ్రవరి 11న రైతు భరోసా నిధులు విడుదల చేశారు. మొదటి మూడు దశల్లో.. నాలుగు ఎకరాల వరకు భూమి కలిగిన రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. నాలుగెకరాలు ఆపై ఉన్న వారికి రైతు భరోసా నిధులు ఇంకా అందలేదు.

ఈ క్రమంలో వారందరికి రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అయితే, వీటిని కూడా దశలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు నాలుగెకరాలలోపు రైతులందరికి రైతు భరోసా నిధులు జమయినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం రాష్ట్రంలో నాలుగు ఎకరాలకిపైగా భూమి కలిగిన రైతులు దాదాపు 35లక్షల మంది ఉన్నారు. రబీ సీజన్‌కు సంబంధించిన వారంతా రైతు భరోసా నిధుల కోసం ఎదురు చూస్తున్నారు. మే చివరి నాటికి వారి ఖాతాల్లో ఈ నిధులు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

ఇక ఈ ఏడాదికి సంబంధించి.. ఖరీఫ్ సీజన్ జూన్లో ప్రారంభంకానుంది. ఈ క్రమంలో ప్రభుత్వం.. జూన్ నెల వరకు రబీ సీజన్‌కు సంబంధించిన చెల్లింపులు పూర్తి చేయాలని భావిస్తోంది. ఆ తరువాత జూలై నుంచి ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన రైతు భరోసా నిధుల చెల్లింపు ప్రక్రియను ప్రారంభించాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ అంశంపై నిర్ణయం తీసుకునేందుకు త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమావేశం కానున్నారు. ఆ తర్వాత దీనిపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## వారందరికీ 10 వేల ఉచిత ఇండ్లు...

**తెలంగాణ:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంపై మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజన తెగల్లో అత్యంత వెనుకబడిన చెంచు వర్గానికి ఈ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రాధాన్యం కల్పించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో ఉన్న చెంచు వర్గానికి చెందిన ప్రజలను అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు, వారికి సొంతింటి కలను నెరవేర్చేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వివరించారు.

రాష్ట్రంలోని భద్రాచలం, మున్ననూరు, ఉట్నూరు, ఏటూరు నాగరం ఐటీడీఏ పరిధిలోని ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే ఉన్న 3500 ఇళ్లతోపాటు అదనంగా మరో 500 నుంచి 700 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.. రాష్ట్రంలోని చెంచుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని స్పష్టం చేశారు. తరతరాలుగా సొంత ఇళ్లకు నోచుకోని గిరిజన తెగలోకి అత్యంత బలహీన వర్గాలైన చెంచులకు.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సొంతింటి కలను సాకారం చేయబోతోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం 4 ఐటీడీఏల పరిధిలో సాచురేషన్ పద్ధతిలో దాదాపు 10 వేల చెంచు కుటుంబాలను గుర్తించి.. వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వెల్లడించారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో అధికారులతో మంత్రి పొంగులేటి కీలక సమీక్ష నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో నివసించే ప్రజలకు శాశ్వత ఇళ్లను నిర్మించాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇప్పటికే చాలా సార్లు సూచించారని.. అదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్భాల్లో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి, ముఖ్యంగా వారి ఇళ్ల నిర్మాణంపై అనేక సూచనలు చేసినట్లు మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాలు, సూచనల మేరకు రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో ఉన్న చెంచులకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అడవులను నమ్ముకుని జీవించే గిరిజనుల్లో చెంచులు ఒక జాతి అని.. వారు అడవుల్లో వేటాడటం, ఫలాలను సేకరించి వాటిని విక్రయించి జీవనం సాగిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. చిన్న చిన్న గుడిసెలు తప్ప వారికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో కూడా తెలియదని.. ఆ అటవీ ప్రాంతాల్ని వదలి వారు బతకలేరని తెలిపారు. అందుకే చెంచులు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని.. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఇలాంటి ఆలోచన కూడా చేయలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## మృతదేహాలు కొంటాం..

**తెలంగాణ:** వైద్య విద్యలో శరీర నిర్మాణ శాస్త్రం అధ్యయనానికి మృతదేహాలు అత్యవసరం కాగా, ప్రైవేటు వైద్య కళాశాలల్లో వాటి లభ్యత ఆందోళనకరంగా పడిపోయింది. మహారాష్ట్ర, కర్ణాటక వంటి సరిహద్దు ప్రాంతాల నుండి పేద కుటుంబాల మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మృతదేహాల కొరతను తీర్చడానికి కొన్ని కళాశాలలు రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నప్పటికీ, ఇది విద్యార్థుల అనుభవపూర్వక అభ్యాసానికి ప్రత్యామ్నాయం కాదు. దీంతో దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

ప్రైవేటు వైద్య కళాశాలల్లో మృతదేహాల కొరత తీవ్రంగా ఏర్పడింది. వైద్య విద్యలో శరీర నిర్మాణం, అవయవాల పనితీరుపై అవగాహన కోసం విద్యార్థులకు మృతదేహాలు కీలకం. అయితే.. ప్రైవేటు కళాశాలలు ఇబ్బడిముబ్బడిగా పుట్టుకొస్తుండటంతో మృతదేహాల కొరత ఏర్పడింది. దీంతో కొన్ని కళాశాలలు అనైతిక మార్గాల్లో మృతదేహాలను సేకరిస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు గ్రామాల పేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకుని దళారుల ద్వారా మృతదేహాలను కొనుగోలు చేస్తున్నాయని సమాచారం. మృతదేహానికి లక్ష రూపాయల వరకు చెల్లించడానికి కూడా సిద్ధపడుతున్నారని తెలుస్తోంది. అంత్యక్రియల ఖర్చు తప్పుతుందని, పైగా డబ్బు కూడా వస్తుందని దళారులు పేదలను నమ్మిస్తున్నారని ఆరోపణలున్నాయి.

ప్రభుత్వ వైద్య కళాశాలలకు మృతదేహాలు రెండు రకాలుగా వస్తాయి. అనాథల మృతదేహాలు, రోడ్డు ప్రమాదాల్లో గుర్తుపట్టలేనంతగా దెబ్బతిన్న మృతదేహాలను కుటుంబ సభ్యులు గుర్తించకపోతే ఆసుపత్రులు స్వీకరిస్తాయి. ఇక కొందరు చనిపోయాక తమ శరీరాన్ని వైద్య కళాశాలలకు దానం చేయమని వీలునామా రాస్తుంటారు. ఇలాంటి మృతదేహాలకు ప్రభుత్వ వైద్య కళాశాలలకు కొరత ఉండదు. అయితే కొత్తగా ప్రైవేటు వైద్య కళాశాలలు పెరగడంతో వాటికి మృతదేహాల కొరత ఏర్పడింది. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొన్ని ప్రైవేటు వైద్య కళాశాలలు వైద్య విద్య డైరెక్టరేట్‌కు లేఖలు రాశాయి. జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాల ప్రకారం.. ప్రతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ల సంఖ్య ఆధారంగా అనాటమీ విభాగానికి మృతదేహాలు అవసరం. సాధారణంగా 250 సీట్లు ఉన్న వైద్య కళాశాలకు ఏడాదికి సగటున 10 మృతదేహాలు అవసరం. ఎంబిబిఎస్ మొదటి సంవత్సరంలోనే అనాటమీ ఒక ముఖ్యమైన సబ్జెక్టుగా ఉంటుంది. వైద్య విద్యలో భాగంగా మృతదేహాలను కోసి శరీర నిర్మాణం గురించి విద్యార్థులకు వివరిస్తారు. తర్వాత ఆ మృతదేహాలను ప్రత్యేక రసాయనాలతో నింపిన ఫార్మాలిన్ ట్యాంకుల్లో భద్రపరుస్తారు. దీని ద్వారా వైద్య విద్యార్థులకు మానవ శరీరంపై అనుభవపూర్వక జ్ఞానం వస్తుంది. కొన్ని వైద్య కళాశాలలు మృతదేహాలకు బదులుగా రబ్బరు బొమ్మలను ఉపయోగిస్తున్నాయి. అయితే మానవ శరీరంపై ప్రత్యక్ష అనుభవం లేకపోవడం వల్ల విద్యార్థులకు పూర్తి అవగాహన రాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మార్చురీల్లోని అన్‌క్లెయిమ్డ్ మృతదేహాలను ప్రైవేటు కళాశాలలకు విక్రయించేందుకు అనుమతిస్తూ గతంలో ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. అయితే దీనిపై నైతికపరమైన ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా ప్రవేట్ వైద్య కళాశాలలు ఇలా దళారుల ద్వారా శవాలను కొని.. పరిశోధనలకు ఉపయోగించడం ఆందోళన కలిగిస్తోంది.

## సిబిల్ స్కోర్ ఉంటేనే రాజీవ్ యువ వికాసం..

**తెలంగాణ:** నిరుద్యోగ యువత కోసం తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద రాష్ట్రంలోని నిరుద్యోగ యువత స్వయం ఉపాధి కల్పించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహాయం అందించనుంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తులు అందగా.. మండల స్థాయిలో ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2వ తేదీ కల్లా లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందిస్తామని తేల్చి చెప్పారు. నిరుద్యోగ యువత తలెత్తుకుని జీవించేందుకు ఈ రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు.




ఈ సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి.. మీడియా, సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాజాగా స్పందించారు. సిబిల్ స్కోర్ ఆధారంగా రాజీవ్ యువ వికాసం పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని.. అవన్నీ అసత్య ప్రచారాలేనని స్పష్టం చేశారు. సిబిల్ స్కోర్‌తో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎలాంటి సంబంధం లేదని తేల్చి చెప్పారు. అవగాహన లేని కొన్ని సోషల్ మీడియా, ఇతర సంస్థలు సిబిల్ స్కోర్ విషయంలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని భట్టి మండిపడ్డారు.

గత కొన్ని రోజులుగా రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపికలో సిబిల్ స్కోరును పరిగణలోకి తీసుకుంటారని.. సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న యువతలో తీవ్ర ఆందోళన నెలకొంది. గ్రామీణ యువతకు సిబిల్ స్కోర్‌పై పెద్దగా అవగాహన ఉండదని.. అందుకే ఈ పథకం గైడ్ లైన్స్‌లో సిబిల్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకోవద్దనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సిబిల్ స్కోరు వివాదంపై డిప్యూటీ సీఎం తాజాగా క్లారిటీ ఇచ్చారు.

మంగళవారం రోజున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం, టేకులపల్లి మండలాల్లో భట్టి విక్రమార్క.. పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రాజీవ్ యువ వికాసం లాంటి పథకం భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేదని భట్టి తేల్చి చెప్పారు. తెలంగాణ నిరుద్యోగ యువకులు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడి.. స్వయం ఉపాధి సాధించుకుని ఎదగడానికి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఎలాంటి భృతిని గానీ, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు.

దీంతో గత పదేళ్లలో తెలంగాణ యువత నిరాశ, నిస్పృహల్లో బతికిందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత 52 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు వెల్లడించారు. మిగిలిన ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించినట్లు గుర్తు చేశారు. ఇల్లందు నియోజకవర్గంలోని తులారం ప్రాజెక్ట్, బయ్యారం పెద్ద చెరువు మరమ్మత్తులతో పాటు ఇల్లందు ప్రాంతంలో సర్వే చేసి నివేదికను తయారుచేసి సీతారామ ప్రాజెక్టు ద్వారా నీళ్లందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## నన్ను రోడ్డు మధ్యలో

**హైదరాబాద్:** ఎన్వీఎస్ రెడ్డి హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్.. హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తన అద్వితీయమైన నాయకత్వంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా ముందుకు నడిపించారు. ఆయన దూరదృష్టి, అంకితభావం.. పట్టుదల వల్లనే ఈ మెట్రో ప్రాజెక్టు ఈ రోజు ఇంతటి విజయాన్ని సాధించింది. ఏ పని మొదలుపెట్టినా ప్రారంభంలో అందరూ నిరుత్సాహపరుస్తారు.. కానీ పట్టుదలతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చు అని ఆయన నిరూపించారు.

హైదరాబాద్‌కు మెట్రో రైలు ప్రతిపాదన చేసినప్పుడు ఎన్వీఎస్ రెడ్డి చాలా విమర్శలు ఎదుర్కొన్నారు. 'రోడ్డు మధ్యలో రైలు ఏంటి? ఇది ఒక పిచ్చి ఆలోచన' అని చాలా మంది అన్నారని అతడు ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యలను అర్థం చేసుకున్న ఆయన, %వీమీూ% ప్రాజెక్ట్ తెస్తే దానిని కూడా 'వేస్ట్ ప్రాజెక్ట్' అని కొట్టిపారేశారని గుర్తు చేశారు. చంద్రబాబు తర్వాత గెలిచిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా నగరంలోని ట్రాఫిక్ సమస్యలపై ఆరా తీయగా.. ఫ్లైఓవర్లు , హైదరాబాద్ మెట్రో గురించి ఆయనకు వివరించినట్లు చెప్పాడు. ఏడాదిపాటు క్షుణ్ణంగా అధ్యయనం చేశాకే హైదరాబాద్‌కు మెట్రో వస్తే ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని వైఎస్ఆర్‌కు చెప్పినట్లు తెలియజేశారు. ఈ సవాళ్లన్నింటినీ ఎదుర్కొని.. ఎన్వీఎస్ రెడ్డి తన పట్టుదలతో ఈ ప్రాజెక్టును ముందుకు నడిపించారు. నేడు హైదరాబాద్ మెట్రో నగర రవాణా వ్యవస్థలో ఒక కీలకమైన భాగంగా మారింది. లక్షలాది మంది ప్రయాణికులకు ఇది సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తోంది. అంతేకాకుండా నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంలో సహాయపడుతోంది. ప్రారంభంలో అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ.. హైదరాబాద్ మెట్రో నేడు ఒక విజయవంతమైన ప్రాజెక్టుగా నిలిచింది. ఇది ఎన్వీఎస్ రెడ్డి ముందుచూపు.. సరైన ఆలోచన విధానానికి నిదర్శనగా నిలిచింది.

శరవేగంగా రెండో దశ పనులు..

హైదరాబాద్ మెట్రో మొదటి దశ 2017 నవంబర్ 28న ప్రారంభమైంది. ప్రస్తుతం రెండవ దశ పనులు జరుగుతున్నాయి. రెండో దశలో మొత్తం 116.2 కిలోమీటర్ల మేర కొత్త మార్గాలు



ఏర్పాటుకాబోతు న్నాయి. ఈ దశలో మియాపూర్ నుంచి పటాన్‌చెరు, ఎల్.బి.నగర్ నుంచి హయత్‌నగర్, నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం, రాయిదుర్గం నుంచి కోకాపేట్ నియోపోలిస్, అలాగే పాతబస్తీలో ఎం.జి.బి.ఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మెట్రో మార్గాలు ప్రణాళికలో ఉన్నాయి. ఇవి మొత్తం 5 కొత్త కారిడార్లు, నగరంలోని ప్రధాన ప్రాంతాలను మెట్రో సేవలకు అనుసంధానించనున్నాయి.

కేంద్ర ప్రభుత్వం సహకారంతో.. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుతం వివిధ మార్గాలకు సంబంధించిన వివరమైన ప్రాజెక్టు నివేదికలు తుది దశకు చేరాయి. రెండో దశ విస్తరణతో హైదరాబాద్ మెట్రో మొత్తం 185 కిమీలకు పెరుగుతుంది. ఇది నగర ట్రాఫిక్ భారం తగ్గించడంలో, కాలుష్యం తగ్గించడంలో, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా అందించడంలో కీలక పాత్ర పోషించనుంది. హైదరాబాద్ నగరం రోజు రోజుకీ ప్రపంచ స్థాయి మేఘనగరంగా మారుతోంది. ఈ మార్పులో మెట్రో రైలు రెండో దశ ఒక మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది. దీనికి దిశా నిర్దేశం చేసింది మాత్రం ఎన్వీఎస్ రెడ్డి అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# పెళ్లి చూపుల కోసం టిప్స్ అడిగిన అబ్బాయి..

**తెలంగాణ:** సోషల్ మీడియాను ఎవరికి నచ్చిన విధంగా వాళ్లు వాడేసుకుంటున్నారు.. మంచికి ఉపయోగించే వారు కొంతమంది ఉంటే.. చెడుకు వాడే వారు మరికొందరు ఉన్నారు. దీనిలో భాగంగానే ఇక్కడ ఓ సంఘటన జరిగింది. పెళ్లి చూపుల గురించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా, నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా, ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.

పెళ్లి చూపులు అనేది వివాహానికి ముందు కాబోయే వధూవరులు ఒకరినొకరు తెలుసుకునేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసే ఒక సాంప్రదాయ పద్ధతి. ఇది తరతరాలుగా భారతీయ సమాజంలో కొనసాగుతూ వస్తోంది. అయితే.. కాలక్రమేణా ఈ పద్ధతిలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా.. సాంకేతికత అభివృద్ధి చెందడం, సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ఈ ప్రక్రియలో గణనీయమైన మార్పులు సంభవించాయి. గతంలో.. కుటుంబ సభ్యులు, బంధువులు వధూవరుల గురించి సమాచారం సేకరించి సంబంధాలు కుదిర్చేవారు. ఈ ప్రక్రియలో వారి అభిప్రాయాలకు అంతగా ప్రాధాన్యత ఉండేది కాదు.

కానీ.. నేడు యువతీయువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే విషయంలో ఎక్కువ స్వేచ్ఛను కోరుకుంటున్నారు. ఇంటర్నెట్ , స్మార్ట్‌ఫోన్‌ల రాకతో.. పెళ్లి సంబంధాల కోసం అనేక వెబ్‌సైట్లు మరియు యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఇవి వధూవరులు తమ వివరాలను నమోదు చేసుకుని, తమకు కావలసిన లక్షణాలు ఉన్న భాగస్వామిని ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నాయి. అంతేకాకుండా.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు యువతీయువకులు తమ అభిప్రాయాలను, అనుభవాలను పంచుకోవడానికి ఒక వేదికగా మారాయి. పెళ్లి చూపులకు సంబంధించిన ఈ పోస్ట్ కూడా అలాంటిదే.

'శుక్రవారం నాకు పెళ్లి చూపులు, ఏమైనా సలహాలుంటే చెప్పండి' అని ఒక వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఎక్స్‌లో పోస్ట్ చేయగా.. నెటిజన్లు తమదైన శైలిలో స్పందించారు. వారి సలహాలు నవ్వులు పూయించేలా.. ఆలోచనలో పడేసేలా ఉన్నాయి. కొందరు సరదాగా స్పందించగా, మరికొందరు సీరియస్‌గా సలహాలు ఇచ్చారు.

ఒక నెటిజన్ చమత్కరిస్తూ.. పెళ్లి చూపులకు వెళ్లేముందు టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్, సిబిల్ స్కోర్ తప్పనిసరిగా ఉండాలి అని సలహా ఇచ్చాడు. మరొకరు మరింత ముందుకెళ్లి.. ముందు అమ్మాయికి వేరే ఎవరితోనైనా సంబంధం ఉందో లేదో తెలుసుకో బ్రో.. లేదంటే నీ జీవితం అంతే ఇక.. అని



హెచ్చరించాడు. పోస్ట్ పెట్టిన వ్యక్తి దీనికి స్పందిస్తూ.. 'నేను అలా అడగలేను' అని బదులిచ్చాడు.

చాలామంది అతనికి శుభాకాంక్షలు తెలుపుతూ 'ఆల్ ది బెస్ట్' అని కామెంట్ చేయగా.. అతను 'భయంగా ఉంది' అని బదులివ్వడం విశేషం. మరొక నెటిజన్ పెళ్లి చేసుకోవడం కన్నా ఒంటరిగా ఉండటమే మంచిదని అభిప్రాయపడ్డాడు. గతంలో అమ్మాయిలు పెళ్లి చూపులంటే భయపడేవారని.. కానీ ఇప్పుడు అబ్బాయిలు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని మరొకరు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నెటిజన్ మరింత వినూత్న సలహా ఇస్తూ.. 'సిబిల్ స్కోర్, టెస్టోస్టెరాన్ సర్టిఫికేట్‌తో పాటు శాలరీ పేమెంట్ స్లిప్ కూడా పట్టుకెళ్లు' అని సూచించాడు.

మరొక నెటిజన్ తన అనుభవాన్ని పంచుకుంటూ.. 'బ్రో నాకు ఒక సంబంధం వచ్చింది. అమ్మాయి నేరుగా ఫోటో పెట్టమని అడిగితే పంపాను. అమ్మాయి మీరు చాలా నచ్చారని చెప్పింది. వాళ్ల అమ్మ నాన్న వచ్చి చూసుకుని మాకు అబ్బాయి ఓకే, మంచి రోజు చూసుకుని రండి అన్నారు. తర్వాత ఒక రోజు ఆ అమ్మాయి నాతో చాలాసేపు మాట్లాడి మీరు నచ్చారని చెప్పింది. మా ఇష్టాయిష్టాలు పంచుకున్నాం. అంతా బాగానే ఉంది. కానీ సడన్‌గా ఏమైందో ఏంటో సారీ అండి మా అమ్మానాన్నకి మీరు నచ్చారనే ఓకే చెప్పాను. కానీ మీరు నాకు నచ్చలేదు అని షాక్ ఇచ్చింది బ్రో. నాకేం అర్థం కాలేదు. సో రేపు ఫిబ్రవరి 14 అనగా ఇది అంతా జరిగింది. అండ్ నేనే తనకి నచ్చలేదు అని చెప్పు పెళ్లి కాన్సెల్ చేయండి అని చాలా రిక్వెస్ట్ చేసింది బ్రో. రెండు వారాల తరువాత ఎవరినో లవ్ చేసి లేచిపోయింది అని తెలిసింది. బతికిపోయావు రా బాబు అనుకున్నా. చాలా డేంజర్ ఉన్నారు బ్రో గర్ల్స్ ఈ జనరేషన్ లో' అని తన బాధను చెప్పుకొచ్చాడు. నెటిజన్లు తమకు తోచిన విధంగా సలహాలు, సూచనలు చేశారు. ఈ పోస్ట్ సరదాగా పెట్టాడో, సీరియస్‌గా పెట్టాడో తెలియదు కానీ.. సోషల్ మీడియాలో వైరల్ అయింది. నెటిజన్లు ఇచ్చే సలహాలు కూడా ఆలోచింపజేసే విధంగానే ఉన్నాయి. ప్రస్తుత తరం ధోరణిని ఈ పోస్ట్ ప్రతిబింబిస్తుంది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# అమెజాన్ ప్రైమ్‌లోనూ యాడ్స్




ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో యూజర్లకు షాక్ ఇవ్వబోతోంది. ప్రైమ్ వీడియోలో ఇకపై యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. వచ్చే నెల నుంచి సినిమాలు, షోల మధ్యలో ప్రకటనలు కనిపించనున్నాయి. ప్రకటనల్లేని వీడియో స్ట్రీమింగ్ సేవలు పొందాలంటే అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు యూజర్లకు ఇ-మెయిల్స్ పంపిస్తోంది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారికి ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ మధ్యలో ప్రస్తుతం ఎలాంటి యాడ్స్ కనిపించడం లేదు. జూన్ 17 నుంచి మాత్రం పరిమితి సంఖ్యలో యాడ్స్ దర్శనం ఇవ్వనున్నాయి. మెరుగైన కంటెంట్‌ను అందించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- అమెజాన్ యూజర్లకు పంపిన మెయిల్స్‌లో పేర్కొంది. సంప్రదాయ టీవీ ఛానెళ్లు, ఇతర మాధ్యమాల మాదిరిగా కాకుండా 'అర్థవంతమైన' యాడ్స్ మాత్రమే ప్రదర్శిస్తామని తెలిపింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్ షిప్ ధరలో ఎలాంటి మార్పులూ చేయడం లేదని పేర్కొంది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్ కోరుకునే వారి కోసం కొత్తగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తెచ్చింది. ప్రస్తుత ప్రైమ్ మెంబర్‌షిప్ ఉన్నవారు నెలవారీ రూ.129, ఏడాదికి రూ.699 చొప్పున యాడ్-ఆన్ ప్లాన్స్ తీసుకుంటే ఎలాంటి ప్రకటనలూ కనిపించవని తెలిపింది. జూన్ 17 నుంచి ఈ ప్యాక్స్

# నిర్మాణం పూర్తి చేసుకుంటున్న కూలీ




ముందు అనుకున్న స్టోరీ వేరన్న లోకేశ్ కనగరాజు

రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ' . నాగార్జున, ఉపేంద్ర, సౌబిన్ షాహిర్, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దాదాపు చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుపుకొంటోంది. ఈ క్రమంలో దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. రజనీకాంత్‌కు తొలుత వేరే కథ చెప్పానని, అది ఆయనకు నచ్చినా అనుకోని కారణాలతో ఈ కథను పక్కన పెట్టినట్లు- తెలిపారు. రజనీకాంత్ సర్‌తో సినిమా చేయాలనుకున్నప్పుడు ఆయన్ను కలిసి ఒక కథ చెప్పాను. అయితే, అది కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు నెలలకు పైగా ఆ స్క్రిప్ట్‌పై వర్క్ చేశాం. ఆ కథ, దాని నేపథ్యం రజనీ సర్‌కు బాగా నచ్చాయి. రెండు నెలల తర్వాత మళ్లీ ఆయన్ను కలిసినప్పుడు 'ఈ కథ వద్దు. మరొక స్టోరీ చేద్దాం' అని అన్నాను. అదే 'కూలీ'. రజనీ సర్‌కు ఆ స్టోరీ నచ్చినా నేను చేయకపోవడానికి ఒక కారణం ఉంది. నేను అనుకున్న పాయింట్ ఒక చోట పూర్తిగా డౌన్ అయిపోయినట్లు- అనిపించింది. దీంతో ఆ ప్రాజెక్ట్‌పై ఆసక్తి సన్నగిల్లిపోయింది. భవిష్యత్‌లో ఎప్పుడైనా కొత్త ఆలోచన వస్తే, ఆ కథను అందుకు అనుగుణంగా ముందుకు తీసుకెళ్తా. అంతేకానీ, అదే కథను పట్టుకుని రజనీ సర్ విలువైన సమయాన్ని వృథా చేయటం నాకు ఇష్టం లేదని లోకేశ్ కనగరాజ్ చెప్పుకొచ్చారు. ఇక 'కూలీ' విషయానికొస్తే భారీ బడ్జెట్, భారీ తారాగణంతో లోకేశ్ దీన్ని తీర్చిదిద్దారు. ఐటమ్ సాంగ్‌లో పూజా హెగ్డే ఆడి పాడింది. ఆమిర్‌ఖాన్ కూడా అతిథి పాత్రలో తళుక్కున మెరవనున్నారు. ఆగస్టు 14న తమిళ, తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'కూలీ'ని విడుదల చేయనున్నారు. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ మూవీ తీసుకొస్తున్నారు. రజనీకాంత్ ఇందులో కూలీ నెంబర్ 1421గా దేవా పాత్రలో సందడి చేయనున్నారు. అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది.



# కాలేజీ డేస్‌లోనే మహేశ్ బాబు తెలుసు



కాలేజ్ డేస్ నుండే మహేష్ బాబుతో త్రిష పరిచయయముందంట. సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రిష జోడీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ జోడికి మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఉంటుంది. వీరిద్దరు అతడు సినిమాలో నటించగా, అప్పట్లో ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఇప్పటికి కూడా ఈ సినిమా టీవీలో వేస్తే చాలు ఎంతోమంది చూస్తూ ఉంటారు. ఒక రకంగా టీవీలో బ్లాక్ బస్టర్ సినిమా ఏది అంటే అతడు అనే అంటారు అందరూ. మహేష్ బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన ఈ సినిమా థియేటర్స్ లో పెద్దగా ఆకట్టుకోలేకపోయిన బుల్లి తెరపై మాత్రం మంచి విజయం సాధించింది. ముఖ్యంగా ఈ చిత్రంలో త్రిష, మహేష్ మధ్య సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బావ ప్రేమకోసం ఎదురుచూసే పల్లెటూరి అమ్మాయిగా త్రిష పాత్రలో ఒదిగిపోయింది. ఇక మహేష్ బాబు కూడా కాస్త యాటిట్యూడ్ ప్రదర్శిస్తూ సీరియస్‌గా చాలా అద్భుతంగా నటించారు. వారిద్దరి పాత్రలకి ప్రేక్షకులు ఇట్టే కనెక్ట్ అయ్యారు. అతడు తర్వాత త్రిష మహేష్ బాబు కలిసి సైనికుడు సినిమా చేశారు. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. ఆ తర్వాత త్రిష, మహేష్ బాబు కలిసి నటించలేదు. ఇదిలా ఉంటే ఓ ఇంటర్వ్యూలో మహేష్ బాబు గురించి త్రిష ఆసక్తికర కామెంట్స్ చేసింది. మహేష్ బాబు తన ఫెవరెట్ హీరోల్లో ఒకరు అని చెప్పిన ఈ ముద్దుగుమ్మ .. మహేష్ బాబు సెట్ లో చాలా సరదాగా ఉంటాడని, చాలా హార్డ్ వర్క్ చేస్తాడు అని పేర్కొంది.. ఎంత పెద్ద స్టార్ హీరో అయినా కూడా అందరిని చాలా గౌరవిస్తాడు. అసలు కారవాన్ లోకి కూడా వెళ్లడు. తన షూటింగ్ అయిపోయినా కూడా .. మానిటర్ దగ్గర కూర్చొని ప్రతి ఒక్కటి గమనిస్తూ ఉంటారు.. చాలా మందికి తెలియని విషయం ఏంటంటే మహేష్ బాబు నాకు చాలా కాలం నుంచి తెలుసు. మేము ఇద్దరం కాలేజ్ డేస్‌లో చెన్నైలో ఉన్నాము. మా ఇద్దరికి మ్యూచువల్ ఫ్రెండ్స్ ఉండేవారు. వారి వల్ల మహేష్ తో పరిచయం ఏర్పడింది. ఆ టైం లో మేము యాక్టర్స్ అవుతామని ఊహించలేదు. అప్పుడు హాయ్, బాయ్ ఫ్రెండ్షిప్ మాత్రమే ఉండేది అని త్రిష పేర్కొంది. ఇక ఈ అమ్మడు చాలా రోజుల తర్వాత తెలుగులో చిరంజీవితో విశ్వంభర చేస్తుంది.



# నన్ను భరిస్తున్నందుకు థ్యాంక్స్

భార్యకు వెరైటీగా బ్రహ్మాజీ వెడ్డింగ్ యానివర్సరీ విషెస్

నటుడు బ్రహ్మాజీ టైమింగ్ సెన్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఆన్‌స్క్రీన్‌లోనే కాదు ఆఫ్‌స్క్రీన్‌లోను తెగ నవ్విస్తుంటాడు. ఈ మధ్య సోషల్ మీడియాలోను చాలా యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుతున్నాడు. తన పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌కి సంబంధించిన ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా షేర్ చేస్తున్నాడు. అయితే బ్రహ్మాజీ సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా కూడా తన ఫ్యామిలీకి తప్పక కొంత సమయం కేటాయిస్తుంటాడు. తన భార్యతో ప్రపంచ దేశాలు తిరగడం తనకు ఇష్టమని బ్రహ్మాజీ చెబుతుంటాడు. తాను సంపాదించిన డబ్బు అంతా కూడబెట్టడం గానీ, ఇన్వెస్ట్ చేయడం వంటిది చేయను. వాటితో ప్రపంచదేశాలు చుట్టి వస్తానని ఓ ఇంటర్వ్యూలో అన్నాడు. బ్రహ్మాజీది ప్రేమ పెళ్లి. వారిద్దరు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ ప్రేమ కథ గురించి కూడా బ్రహ్మాజీ ఇది వరకు ఇంటర్వ్యూల్లో చెప్పుకొచ్చాడు. అయితే తన భార్యతో కలిసి అన్ని దేశాలు తిరిగి రావడమే తనకు ఇష్టమని బ్రహ్మాజీ అంటుంటాడు. బ్రహ్మాజీ వెడ్డింగ్ డే కావడంతో తన భార్యకు వెడ్డింగ్ యానివర్సరీ అంటూ స్పెషల్‌గా విషెస్ అందించాడు. పెరుగన్నంలోకి ఆవకాయ్ లా.. పాలకు డెవిడోఫ్ కాఫీలా.. వోడ్కాకి జింజిర్ ఆలేలా.. నా జీవితానికి నవ్వుల్లా.. నన్ను భరిస్తున్నందుకు థాంక్స్.. హ్యాపీ యానివర్సరీ సస్వతి అంటూ బ్రహ్మాజీ పోస్ట్ పెట్టాడు. ఇది నెట్టింట వైరల్‌గా మారింది. బ్రహ్మాజీ సరదా మనిషే కాదు సీరియస్ కూడా. కొన్ని సార్లు ఆయన చేస ట్వీట్స్ వివాదాలకి కూడా దారి తీస్తుంటాయి. రీసెంట్‌గా బౌన్సర్ల వ్యవస్థ మీద స్పందించిన బ్రహ్మాజీ తనదైన శైలిలో చురకలు అంటించాడు. అయితే గతంలో మాదిరిగా బ్రహ్మాజీ పెద్దగా సినిమాలు చేయడం లేదు. పుష్ప2 లో తనదైన నటనతో అలరించాడు. ఇక బ్రహ్మాజీ తనయుడు సంజయ్ కూడా ఇండస్ట్రీలోకి ఎంట్రీ- ఇవ్వగా, ఆయన చిన్నా చితకా ప్రాజెక్టులతో ఓ గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూ ఉన్నాడు.

# జయం రవి,కెనిషాల మధ్య పెరిగిన బంధం



భార్య ఆర్తి కామెంట్స్‌కు కెనీషా ఘాటు జవాబు

హీరో జయం రవి ఇంటి గురించి రోజుకో వార్త వైరల్ అవుతున్న విషయం తెలిసిందే. ముందు నుంచి సింగర్ కెనీషా ఫ్రాన్సిస్ కి జయం రవి కి మధ్య రిలేషన్ ఉన్నట్లు రూమర్స్ నడుస్తున్నాయి. రీసెంట్‌గా ఓ పెళ్లికి వీరిద్దరు జంటగా హాజరవడంతో మరోసారి కోలీవుడ్ లో పుకార్లు మరింత పుంజుకున్నాయి. ఈ ఫోటో క్షణాల్లోనే సోషల్ మీడియా మొత్తం వైరల్ అవ్వడంతో ఇది చూసిన జయం రవి భార్య ఆర్తి సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ చేసింది. 'మాకు చట్టరిత్య ఇంకా విడాకులు అవ్వలేదు, విడాకులు వచ్చేవరకు నేను ఆర్తి రవినే,18 సంవత్సరాలు నాతో కలిసి ఉన్న వ్యక్తి నన్ను ఇంట్లో నుండి గెంటేసి, పిల్లలను కూడా పట్టించుకోకుండా, వారి అవసరాలకు కావలసిన డబ్బు కూడా ఇవ్వడం లేదు' అంటూ షాకింగ్ పోస్ట్ చేసింది. అయితే ఈ మాటలపై తాజాగా సింగర్ కెనీషా రివర్స్ పంచ్ ఇచ్చింది.. ఎవరికీ లొంగని ఒక మగాడు.. ఏ మహిళతో అయితే ఆనందం ఉంటుందో ఆ మహిళ దగ్గరే ఉంటాడు. ఆ మహిళకే మనసు ఇస్తాడు. మౌనంగా ఉంటున్నాను కదా అని నన్ను లైట్ తీసుకోకు.. నా మౌనమే నా బలం' అంటూ ఆర్తికి పరోక్షంగా కొటేషన్‌తో కౌంటర్ ఇచ్చింది. దీంతో సింగర్ కెనీషా పెట్టిన పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. అంటే దీని అర్థం ఆర్తి దగ్గర ప్రశాంతత లేకపోవడం వల్లే కెనిషాకి జయం రవి దగ్గరై ఆమెకు మనసిచ్చాడని పూర్తిగా అర్థమవుతుంది .

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,